విశాఖపట్టణం
బుధవారం 25 మార్చి 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 60 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి

అధికారులు చర్యలు చేపట్టాలి

ఆర్థిక ఏడాదికి రూ.339 కోట్ల ఆదా

సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి

విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష



2

# మాట ఇచ్చాం.. మార్పు తెచ్చాం

### అర్సెలార్ మిట్టల్ నిప్పాన్ రాక గొప్ప ముందడుగు

### ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు దిక్సూచి


### సీఎం చంద్రబాబు ఆకాంక్ష



(అమరావతి - జయజయహే)

మాట ఇచ్చాం, మార్పు తెచ్చామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజలు ఇచ్చిన అధికారంతో ప్రతీ రంగంలో, ప్రతీ ప్రాంతంలో మార్పు తెచ్చి చూపిస్తున్నామని వెల్లడించారు. 'ఉత్తరాంధ్ర ఇక నుంచి ఉక్కు ఆంధ్రా' అంటూ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. ఉత్తరాంధ్రలో ప్రతిష్టాత్మకమైన ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంట్ రాకతో గొప్ప ముందడుగు వేశామని గుర్తు చేశారు. 21 నెలల క్రితం కబ్జాలు, కూల్చివేతలు, కేసులతో అభద్రత, భయం, మానసిక క్షోభతో అల్లాడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో నేడు అభివృద్ధి, అవకాశాలు, ఆకాంక్షలతో అన్ని చోట్లా ఆనందాన్ని, భవిష్యత్‌పై భరోసాను తీసుకువచ్చామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. ఆంధ్రుల హక్కు అని పోరాడి సాధించుకున్న విశాఖ ఉక్కు పరిశ్రమ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిస్తే ఇప్పుడు అనకాపల్లి జిల్లాలో ఏర్పాటు అవుతున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా పరిశ్రమ ఉత్తరాంధ్ర భవిష్యత్‌కు నూతన దిక్సూచి అవుతుందని సీఎం స్పష్టం చేశారు. 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో 2 దశల్లో ఏర్పాటు అవుతున్న ఉక్కు కర్మాగారం ఉత్తరాంధ్రను ఉక్కు ఆంధ్రాగా మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణంతో ఉక్కు రంగంలో ఏపీ దేశంలో అత్యున్నత స్థానానికి చేరుకుంటుందని వెల్లడించారు. ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వ సహకారం వల్లనే 21 నెలల్లో ఇంత పెద్ద ప్లాంట్‌ను రాష్ట్రానికి తీసుకురాగలిగామని సీఎం చెప్పారు. ప్లాంట్‌కు అవసరమైన ముడి ఖనిజం సరఫరా నుంచి అనుమతుల వరకు కేంద్రం వేగవంతమైన, సానుకూల నిర్ణయాలతో ప్రతి దశలోనూ ఎంతో ప్రోత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. డబుల్ ఇంజిన్ సర్కారు ప్రగతిశీల నిర్ణయాల వల్లనే ఈ ప్రాంతంలో ఒక స్టీల్ సిటీ నిర్మితమవుతోందని గుర్తు చేశారు. యువతకు లక్షల సంఖ్యలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయని వివరించారు. వచ్చే 3 ఏళ్లలోనే ఈ ప్రాంతంలో అన్ని రంగాల్లో, అన్ని విధాలా అభివృద్ధి ఫలాలు అందుతాయని తెలిపారు. భారతదేశంలోనే అతి పెద్ద స్టీల్ ప్లాంట్‌కు అడుగులు పడిన సందర్భంగా ఉత్తరాంధ్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నానని సీఎం చంద్రబాబు అన్నారు.

**కేంద్ర మంత్రులతో కలిసి భూమి పూజ:** కాగా సోమవారం అనకాపల్లి జిల్లాలోని నక్కపల్లి మండలం రాజయ్యపేటలో ప్రపంచంలోనే అగ్రగామి స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ఇండియా (ఏఎన్‌ఎంసీ) ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రులతో కలిసి, సీఎం చంద్రబాబు భూమి పూజ చేశారు. ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో 5,465 ఎకరాల్లో 2 దశల్లో దీనిని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమానికి సంస్థ ప్రతినిధులతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక నేతలు హాజరయ్యారు.



## మతం మారితే ఎస్సీ హోదా రద్దు

ఎస్సీ, ఎస్టీ చట్టంతో రక్షణ పొందలేరు

హిందూ, బౌద్ధవం, సిక్కులు మారితే వర్తింపు

సుప్రీంకోర్టు సంచలన కీలక తీర్పు

గతంలో రాష్ట్ర హైకోర్టు తీర్పునకు సమర్థన

(ప్రత్యేకప్రతినిధి - జయజయహే)

మత మార్పిడిలపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. క్రైస్తవ మతంలోకి మారితే ఎస్సీ హోదా రద్దు అవుతుందని స్పష్టం చేసింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాలు కాకుండా ఇతర మతంలోకి మారినా ఎస్సీ హోదా రద్దు అవుతుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన ధర్మాసనం క్లారిటీ ఇచ్చింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్ అయిన వ్యక్తి ఎస్సీ‌డఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని భారత సర్వోన్నత న్యాయస్థానం క్లారిటీ ఇచ్చింది. గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు సమర్థించింది. క్రైస్తవ మతంలో లేదు కుల వ్యవస్థ లేదని, మతం మార్చుకున్న వెంటనే ఎస్సీ ..మిగతా 2లో

# పునర్విభజనతో జనసేనకు మేలు

అవకాశాలు మరింత పెరుగుతాయి

వైసీపీని గద్దె దించటం కోసమే సీట్లపై రాజీ

కూటమిలో సమస్యలుంటే పరిష్కరించుకోవాలి

గతంలో కంటే సభ్యత్వ నమోదు పెరిగింది

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు

పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలతో సమీక్ష

(అమరావతి - జయజయహే)

నియోజకవర్గాల పునర్విభజనతో జనసేనకు అవకాశాలు మరింతగా పెరుగుతాయని జనసేన అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభిప్రాయపడ్డారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలతో విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్లో ఆయన సమావేశమయ్యారు. ఈ సమావేశంలో జనసేన పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో చర్చించారు. అలానే నియోజకవర్గాల పునర్విభజన అంశంపై చర్చించారు. దేశవ్యాప్తంగా 50 శాతం ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు పెంచేలా కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనను పవన్ స్వాగతించారు. 2024 ఎన్నికల్లో అప్పటి వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపటం కోసం సీట్ల విషయంలో రాజీపడాల్సి వచ్చిందని తెలిపారు. కూటమి కోసం అప్పుడు తగ్గినా ఈసారి నియోజకవర్గాల పునర్విభజన రూపంలో మంచి అవకాశం ఉంటుందని పార్టీ ఎమ్మెల్యేలతో చెప్పినట్లు తెలిసింది. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రాతినిథ్యం ..మిగతా 2లో



వైసీపీని వెంటాడుతున్న

## 11వ నెంబర్

పార్లమెంటులో 11వ నెంబర్ రూమ్ కేటాయింపు

గదిని మార్చాలంటూ స్పీకర్ ని కలిసిన ఎంపీలు

12వ నెంబర్ ను కేటాయించిన స్పీకర్

గతంలో 11వ నెంబర్ పై వైసీపీని ట్రోలింగ్



3



విజయవాడ

## ఉగ్ర కుట్ర భగ్నం

ముగ్గురు యువకులు అరెస్టు

ఐసిస్, అఖిస్ లతో సంబంధాలు

(విజయవాడ - జయజయహే)

విజయవాడలో పెను ఉగ్ర కుట్రను కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ అధికారులు భగ్నం చేశారు. అంతర్జాతీయ ఉగ్రవాద సంస్థలైన ఐసిస్, ఆఖిస్ లతో సంబంధాలు కలిగి ఉన్నారనే ఆరోపణలపై ముగ్గురు యువకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అరెస్టయిన వారిని మహమ్మద్ రహమతుల్లా షరీఫ్, ఎండి. డానిష్ , మీర్జా సోహైల్ బేగ్‌లుగా గుర్తించారు. దేశంలో అశాంతిని సృష్టించేందుకు వీరు రహస్యంగా కార్యకలాపాలు సాగిస్తున్నట్లు నిఘా వర్గాలు నిర్ధారించాయి. అరెస్టైన యువకులు ..మిగతా 3లో

అమరావతిలో

## మళ్లీ అగ్నిప్రమాదం

హెచ్ ఓడీ నిర్మాణ పనుల్లో మంటలు

కుట్ర కోణంపై అనుమానాలు.. ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశం



(అమరావతి - జయజయహే)


రాజధాని ప్రాంతంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు, ముఖ్యంగా హెచ్‌ఓడీ భవనాల సమీపంలో పైపులు తగలబడటంపై సంచలన నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ ఘటనలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్ అయ్యారు. రాజధాని అమరావతిలో మళ్లీ అగ్నిప్రమాదం కలకలం రేపింది. రాయపూడి సమీపంలోని హెచ్‌ఓడీ భవనాల నిర్మాణ ప్రాంగణంలో సోమవారం రాత్రి భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. రాజధాని నిర్మాణ పనుల కోసం మేఘా ఇంజినీరింగ్ సంస్థ అక్కడ నిల్వ ఉంచిన భారీ పైపులకు ఒక్కసారిగా నిప్పంటుకోవడంతో దట్టమైన పొగ అలుముకుంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని ..మిగతా 2లో

వచ్చే నెలలో

## కొత్త ఇళ్లు మంజూరు

పది లక్షల మందికి దరఖాస్తులు

6.55 లక్షల మంది అర్హులుగా ఎంపిక



3

# కేజీహెచ్‌లో కక్కుర్తి వేషాలు

**ఉద్యోగాల ఎరతో బురిడీ కొట్టిస్తున్న లేడీ డాన్**

**జయ జయహే వార్తలకు భయపడి రూ. లక్ష వెనక్కి కొట్టిన వైనం**

**ఉన్నతోద్యోగంలో ఉండి కూడా లాగిస్తున్న లంచాలు**

**చాంతాడులా పెరుగుతున్న బాధితులు**

(జయ జయహే బ్యూరో - విశాఖపట్నం)




జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం నుంచి బదిలీపై వెళుతూనే అవినీతి దందా ఖాతాను కేజీహెచ్‌లో తెరిచారు. ఫైళ్ల పరంగా పనేమీ చేతకాకపోయినా కింది ఉద్యోగులను భయపెట్టి...బెదిరించి మరీ అక్రమ దందాను కొనసాగించే లేడీ డాన్ అవినీతి బాగోతాలను పలువురు బాధితులు 'జయ జయహే ప్రతినిధి' కి అందజేశారు. బాధితులు అందజేసిన వివరాల మేరకు ఆమె అవినీతి చిట్టా చాంతాడులా పెరుగుతూనే వుంది. తవ్వే కొద్దీ అక్రమ లావా దేవీల గుట్టు బయట పడుతూనే ఉంది. బాధితుల సంఖ్య దజన్ల కొద్దీ పుట్టుకొస్తున్నారు. విశాఖ డీఎం అండ్ హెచ్ వో కార్యాలయం నుంచి మొదలు పెడితే బాధితుల సంఖ్య వందల్లో ఉందంటే ఆమె ఏ రేంజ్‌లో అవినీతికి పాల్పడ్డారో ఊహించుకోవచ్చు. ఇప్పటికీ ఆమె చుట్టూ డబ్బులు ఇచ్చేయమని తిరిగే బాధితులున్నారంటే డబ్బులు ఏ రేంజ్‌లో వసూలు చేశారో అర్థం చేసుకోవచ్చు. కేజీహెచ్‌లో క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ఎంఎన్ఓ..ఎఫ్ఎన్ఓ లతో పాటు స్వీపర్లు...హౌస్ కీపింగ్ ఉద్యోగులు...సెక్యూరిటీ గార్డులు...సెక్యూరిటీ సూపర్‌వైజర్...ఇలా ఒకటి రెండూ కాదు...పదుల సంఖ్యలోనే ఉద్యోగాలు వేస్తానంటూ అందినంతా దోచేసుకున్నారు. ఉన్నతాధికారులను మభ్య పెట్టి కొందరికి...ఔట్ సోర్సింగ్..కాంట్రాక్టు ఏజెన్సీలను భయ పెట్టి...బెదిరించి మరి కొన్ని ఉద్యోగాలను అనుకున్న రేట్లకు అమ్మేసుకున్న ఈ లేడీ బాస్ వెంట ఇంకా బాధితులు తిరుగుతూనే ఉన్నారంటే మరెంత మందిని ఈమె మభ్య పెట్టారో నిఘా వర్గాలే లెక్క తేల్చాలి. శెలవు దొరికితే కాకినాడ...ఏలేశ్వరం ప్రాంతాల్లో తిరిగే ఈమె అసలు గుట్టు కాకినాడ.. .పోలవరం... ఏఎస్ఆర్...అనకాపల్లి...విశాఖ జిల్లాల్లోని వైద్య ఉద్యోగులందరికీ తెలిసినప్పటికీ పోనీలే మారుతుందని భావించారు. కానీ రోజు రోజుకూ ఆమె అవినీతి కొండ కాస్తా అనకొండలా పెరుగుపోతుండడంతో నిత్యం కార్యాలయానికి బాధితులు క్యూ కడుతున్నారు. కొందరు బాధితులైతే పోలీస్ స్టేషన్లను సైతం ఆశ్రయించడంతో గత వారంలోనే ఓ వ్యక్తికి రూ. లక్ష ఫోన్ పే ద్వారా వెనక్కి వేసినట్టు చెప్పుకుంటున్నారు. ఆమె కింది ఉద్యోగులను వేధిస్తుండడంతో పాటు లంచాల కోసం సూటిపోటి మాటలతో...నలుగురి మధ్య నవ్వులు పాల్జేసే ఆమె తీరును ఉద్యోగలందరూ అసహ్యించుకుంటున్నారు. ఆమె కార్యాలయంలో ఉ ఒడకుండా డబ్బులొచ్చే ఫైళ్లను పట్టుకుని గుమస్తాల సీట్లకు వచ్చేస్తుండడాన్ని కూడా రకరకాలుగా చెప్పుకుంటున్నారు. ఉన్నత స్థానంలో ఉన్న ఆమె మరీ దిగజారిపోయి నీచ పనులకు బరి తెగించడాన్ని ఛీత్కరించుకుంటున్నారు. ఓ ప్రభుత్వ రంగ సంస్థలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉద్యోగోన్నతి పొంది కూడా కక్కుర్తి వేషాలు వేస్తుంటే ఆమె కన్నా ఉన్నత సీట్లలో ఉన్న అధికారులు ఆమెకు ఏం నేర్పుతున్నారన్నది కూడా ఎవరికీ అంతు చిక్కడం లేదు. వందలాది ఉద్యోగులు పని చేస్తున్న చోట నడుచుకోవాల్సిన విధానమిదేనా అని ప్రశ్నించుకుంటున్నారు. ఏది ఏమైనా ఆమెలో మార్పు అయితే రాదని కుండ బద్దలు కొట్టి మరీ చెబుతున్నారు.





# పునర్విభజనతో జనసేనకు మేలు

**మొదటి పేజీ తరువాయి...**

వహిస్తున్న నియోజకవర్గాల్లో సమస్యల గురించి చర్చించారు. అక్కడ కూటమి పార్టీల నేతలతో సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. జనసేన పార్టీ బలోపేతం కోసం జిల్లా, మండల స్థాయి కమిటీల విషయంపై సమావేశంలో చర్చించారు. అదే విధంగా సభ్యత్వ నమోదుపైన పవన్ కల్యాణ్ సమీక్షించారు. సభ్యత్వ నమోదు బాగా జరిగిందని గతేడాది కంటే సభ్యులు పెరిగారని పవన్ అన్నట్లు సమాచారం. ఇప్పటికే పార్టీలో 15 లక్షల మేర సభ్యత్వాలు నమోదయ్యాయి. సభ్యత్వ నమోదు గడువును మరికొన్ని రోజులు పెంచడంపై సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, కందుల దుర్గేష్ తో పాటు ఎమ్మెల్సీ నాగబాబు పాల్గొన్నారు. కాగా ఇటీవల జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్య నిర్వహించారు. వారికి మరింత దగ్గర అవ్వాలనే క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసుకునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. మ్నుందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన పయనమైన పవన్ కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు.

# విద్యుత్ చార్జీలు తగ్గించాలి

**అధికారులు చర్యలు చేపట్టాలి**

**ఆర్థిక ఏడాదికి రూ.339 కోట్ల ఆదా**

**సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడి**

**విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష**

(అమరావతి - జయజయహే)



విద్యుత్ శాఖ అధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు మంగళవారం సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో జరిగిన ఈ సమీక్షలో పలు కీలక సూచనలు చేశారు సీఎం. విద్యుత్ కొనుగోలు ఛార్జీలను తగ్గించే అంశంపై అధికారులు దృష్టి సారించాలన్నారు. ఆ దిశగా చేపడుతున్న చర్యలను మరింత ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం చేపట్టే విద్యుత్ కొనుగోలు ధరను యూనిట్‌కు రూ. 4కు తగ్గించటం సహా ప్రజలపై భారం వేయకుండా విద్యుత్ సంస్థల రుణాలు తీర్చేందుకు కార్యాచరణ చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో 2028-29 నాటికి విద్యుత్ కొనుగోళ్ల వ్యయాన్ని తగ్గించేందుకు చేపట్టిన ప్రణాళికలను విద్యుత్ శాఖ అధికారుల ముందుంచారు ముఖ్యమంత్రి. విద్యుత్ రంగంలోని వివిధ విభాగాలలో సంస్కరణలు చేస్తే.. మొత్తంగా యూనిట్‌కు రూ. 1.32 చొప్పున విద్యుత్ కొనుగోలు భారాన్ని తగ్గించవచ్చని అధికారులు చంద్రబాబుకు వివరించారు. 2028-29 నాటికి యూనిట్ కొనుగోలు ధరను రూ. 4.10కు తెచ్చేలా చర్యలు చేపట్టామని సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనికి ముఖ్యమంత్రి స్పందిస్తూ.. కొనుగోలు ధర రూ. 4గా ఉండేలా తగ్గించాలన్నారు. నూతన టెక్నాలజీని, ఇన్నోవేషన్లను ఉపయోగించుకుని విద్యుత్ పొదుపు చర్యలు చేపట్టాలని అధికారులకు వివరించారు. విద్యుత్ సంస్థలను సమర్థవంతంగా నిర్వహించడంతో 2025-26 ఆర్థిక ఏడాదికి సుమారు రూ. 339 కోట్ల వరకు ఆదా చేశామని సీఎం అన్నారు. ఈ తరహా పొదుపు చర్యలను మరిన్ని చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ సంస్థలకు పెను భారంగా మారిన అప్పులను తగ్గించి.. ఛార్జీలు పెంచకుండా అప్పులు తీర్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

# వార్డుల సంఖ్య ఖరారు

**నిబంధనలకు సవరణ.. పట్టణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు**

(అమరావతి - జయజయహే)

మున్సిపల్ కార్పొరేషన్ల వార్డు మెంబర్ల సంఖ్యను ఖరారు చేసే నిబంధనలకు సవరణలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఉత్తర్వులు జారీ చేసింది. మున్సిపల్ పరిపాలన , పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్. సురేష్ కుమార్ పేరుతో మంగళవారం ఈ జీవో విడుదలయింది. తాజా జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లలో డివిజన్ల సంఖ్యను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కార్పొరేషన్ల నిబంధనలు-2005కు సవరణలు చేశారు. కొత్త నిబంధనల ప్రకారం సభ్యుల సంఖ్య.. తాజా సవరణల ప్రకారం, జనాభా ప్రాతిపదికన డివిజన్ల సంఖ్యను ఈ క్రింది విధంగా నిర్ణయించారు. 2 లక్షల లోపు జనాభా ఉంటే 60 మంది సభ్యులు, 2 లక్షల నుండి 3 లక్షల వరకు 62 మంది సభ్యులు, లక్షల నుండి 10 లక్షల వరకు జనాభాను బట్టి 66 నుండి 76 వరకు సభ్యులు ఉంటారు. 15 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న పెద్ద కార్పొరేషన్లకు



గరిష్టంగా 120 మంది సభ్యులను కేటాయించారు. ఈ నిబంధనల అమలులో ప్రభుత్వం కొన్ని కీలక షరతులను విధించింది. లోటు బడ్జెట్‌లో ఉన్న స్థానిక సంస్థలు తమ నిధులను 16వ ఆర్థిక సంఘం లేదా ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు ఇతర పరిపాలనా ఖర్చులకు మళ్లించకూడదని స్పష్టం చేసింది. అలాగే, ప్రభుత్వం నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎన్నికైన ప్రతినిధుల గౌరవ వేతనాలను పెంచకూడదని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కొత్త నిబంధనలు ప్రస్తుతం ఉన్న పాలకమండలి పదవీ కాలం ముగిసిన తర్వాతే అమలులోకి వస్తాయి. సభ్యుల సంఖ్య పెరిగిన సందర్భాల్లో, సాధారణ ఎన్నికలు నిర్వహించడానికి ముందే మున్సిపల్ కార్పొరేషన్ల వార్డుల విభజన నిబంధనలు-1996 ప్రకారం వార్డుల పునర్విభజన తప్పనిసరిగా చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు తదుపరి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ పరిపాలన శాఖ డైరెక్టర్‌ను ప్రభుత్వం ఆదేశించింది.



# మతం మారితే ఎస్సీ హోదా రద్దు

**మొదటి పేజీ తరువాయి...**

హోదా రద్దు అవుతుందని హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. ఒక వ్యక్తి క్రైస్తవ మతంలోకి మారి, ఆచరిస్తున్నప్పుడు, వారిని షెడ్యూల్డ్ కులానికి చెందినట్లు పరిగణించలేమని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు మంగళవారం నాడు సమర్థించింది. హిందూ, సిక్కు లేదా బౌద్ధ మతం కాకుండా ఇతర మతాలను ఆచరించే ఏ వ్యక్తినైనా షెడ్యూల్డ్ కులానికి చెందినవారిగా పరిగణించలేమని కోర్టు పేర్కొంది. ఇతర మతంలోకి మారడం వల్ల షెడ్యూల్డ్ కుల హోదా తక్షణమే, పూర్తిగా రద్దవుతుందని కోర్టు స్పష్టం చేసింది.

**రాజ్యాంగంలో పేర్కొన్న రూల్స్ ఇవే..**

'రాజ్యాంగంలో పేర్కొన్న (షెడ్యూల్డ్ కులాలు) 1950 నిబంధన ఈ విషయాన్ని స్పష్టం చేస్తోంది. ఈ ఉత్తర్వు కింద నిషేధం పూర్తిగా వర్తిస్తుందని కోర్టు గుర్తించింది. 1950 ఉత్తర్వులోని క్లాజ్ 3లో పేర్కొనని ఏ మతంలోకి మారినా, పుట్టుకతో సంబంధం లేకుండా ఎస్సీ హోదా తక్షణమే కోల్పోతారు. క్లాజ్ 3 ప్రకారం ఎస్సీగా పరిగణించని ఏ వ్యక్తికీ రాజ్యాంగం లేదా పార్లమెంటు లేదా రాష్ట్ర శాసనసభ చట్టాల కింద ఎటువంటి చట్టబద్ధమైన ప్రయోజనం, రక్షణ, రిజర్వేషన్ లేదా అర్హతను క్లెయిమ్ చేయలేరు. కనుక ఇతర మతంలోకి మారడంతో ఎస్సీగా కొనసాగలేరు. ఇందులో ఎటువంటి మినహాయింపులు ఉండవు. ఒక వ్యక్తి క్లాజ్ 3లో పేర్కొన్న మతం కాకుండా వేరే మతాన్ని ఆచరిస్తుంటే షెడ్యూల్డ్ కులానికి చెందినట్లు క్లెయిమ్ చేయలేరని' సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా చేస్తున్న ఒక వ్యక్తి, తనపై దాడి జరిగిందని ఆరోపిస్తూ కొందరిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు దాఖలు చేసిన కేసులో ఈ తీర్పు వచ్చింది. ఆ వ్యక్తి ఎస్సీ/ఎస్టీ చట్టం కింద రక్షణ కోరగా, ఆ పాస్టర్ క్రైస్తవ మతంలోకి మారి, ఆచరిస్తున్నందున ఆ చట్టం వర్తించదని నిందితులు కోర్టును ఆశ్రయించారు.

**హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు..**

హైకోర్టు ఏప్రిల్ 30, 2025 నాటి ఉత్తర్వులో కుల వ్యవస్థ క్రైస్తవ మతానికి చెందినది కాదని, కనుక ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని నిబంధనలు అతడికి వర్తించవని పేర్కొంది. క్రైస్తవ మతంలోకి మారిన ఫిర్యాదుదారు దాఖలు చేసిన ఎస్సీ/ఎస్టీ చట్టం కింద చేసిన ఆరోపణలను హైకోర్టు జస్టిస్ హరినాథ్ ఎన్ కొట్టివేశారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆ పాస్టర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ ఫైల్ చేశారు. జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన బెంచ్ దీనిపై తీర్పు ఇచ్చింది. 'ఈ కేసులో పిటిషనర్ క్రైస్తవ మతం నుండి తిరిగి తన మతంలోకి మారినట్లు లేదా ఎస్సీ వర్గం అతడిని తిరిగి స్వీకరించినట్లు ఎక్కడా లేదు. అందుకు విరుద్ధంగా పిటిషనర్ క్రైస్తవ మతాన్ని కొనసాగిస్తున్నారు. దశాబ్ద కాలంగా పాస్టర్‌గా పనిచేస్తూ, క్రమం తప్పకుండా ప్రార్థనలు నిర్వహిస్తున్నారని ఆధారాలు ఉన్నాయి. సంఘటన జరిగిన టైంలోనూ ఆయన ఒక ఇంట్లో ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు అంగీకరించారు. ఇవన్నీ పరిశీలిస్తే, ఆయనను ఎస్సీగా పరిగణించలేం. మత మార్పిడి తరువాత ఎస్సీ హోదా కోల్పోతారని' ధర్మాసనం స్పష్టం చేసింది.

# అమరావతిలో మళ్లీ అగ్నిప్రమాదం

**మొదటి పేజీ తరువాయి...**

మంటలను అదుపు చేశారు. అయితే, అగ్నిప్రమాదాలు జరగడానికి ఏమాత్రం అవకాశం లేని చోట ఇలా వరుసగా జరుగుతుండటంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**పెరిగిన అనుమానాలు**

రాజధాని ప్రాంతంలో గత పదిహేను రోజుల్లోనే ఇది మూడో ప్రమాదం. ఈ నెల 11వ తేదీన వెలగపూడి జంక్షన్ వద్ద ఎల్ అండ్ టీ సంస్థకు చెందిన పైపులు తగలబడ్డాయి. అంతకుముందు కూడా ప్రధాని పర్యటన సమయంలో వెంకటపాలెం సమీపంలో ఇలాంటి ప్రమాదాలే జరిగాయి. సాధారణంగా ఈ పైపులు హెచ్ డిపీఈ, పీవీసీ తయారీవి. త్వరగా అంటుకునే స్వభావం కలవి కావు, కానీ ఎండిపోయిన గడ్డిని పైపుల వరకు వరుసగా పేర్చి నిప్పు పెట్టినట్లు కొన్ని చోట్ల ఆనవాళ్లు లభించడంతో ఇది ప్రమాదం కాదు కుట్ర అనే అనుమానాలు బలపడుతున్నాయి.

**ప్రత్యేక విచారణ**

అమరావతిలో జరుగుతున్న ఈ పరిణామాలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా స్పందించారు. మంగళవారం అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజధాని పనులు ఊపందుకుంటున్న తరుణంలో ఇలాంటి ఘటనలు జరగడం యాదృచ్ఛికం కాదని అభిప్రాయపడ్డారు. దీని వెనుక ఏదైనా విద్రోహ చర్య . కుట్ర కోణం ఉందేమో తేల్చాలని డీజీపీ, సీఆర్డీఏ అధికారులను ఆదేశించారు. నిర్మాణ సామగ్రిని లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న ఈ దాడులపై సమగ్ర దర్యాప్తు జరిపి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని స్పష్టం చేశారు.

**ఫోరెన్సిక్ దర్యాప్తు**

ముఖ్యమంత్రి ఆదేశాలతో పోలీసులు రంగంలోకి దిగారు. ఫోరెన్సిక్ బృందాలు ఘటనా స్థలంలో నమూనాలను సేకరించాయి. ఎవరైనా ఉద్దేశపూర్వకంగానే నిప్పు పెట్టారా లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వంటి కారణాలు ఉన్నాయా అనే కోణంలో విచారణ సాగుతోంది. రాజధాని ప్రాంతంలో నిర్మాణ సామగ్రి నిల్వ ఉంచిన చోట్ల సీసీ కెమెరాల నిఘాను పెంచాలని, సెక్యూరిటీని కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలనే ఉద్దేశంతో ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారా అన్న కోణంలో నిఘా వర్గాలు కూడా సమాచారాన్ని సేకరిస్తున్నాయి. అమరావతిలో వరుసగా జరుగుతున్న ఈ అగ్నిప్రమాదాలు ఇప్పుడు రాజకీయంగాను, పరిపాలనా పరంగాను పెద్ద చర్చకు దారితీశాయి. ప్రభుత్వం చేపట్టే విచారణలో ఎలాంటి విషయాలు బయటపడతాయో వేచి చూడాలి.

# వచ్చే నెలలో కొత్త ఇళ్లు మంజూరు

## పది లక్షల మందికి దరఖాస్తులు

## 6.55 లక్షల మంది అర్హులుగా ఎంపిక

**ప్రత్యేక ప్రతినిధి, జయజయహే:**

ప్రభుత్వం నుంచి కొత్త ఇళ్లు ఎప్పుడెప్పుడు మంజూరు అవుతాయోనని ఎదురుచూసేవారి నిరిక్షణకు తెరపడింది. వచ్చే నెలలో కొత్త ఇళ్లను మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. పీఎం ఆవాస్ యోజన పథకంతో కలిపి రాష్ట్రంలో పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లను నిర్మిస్తోంది. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే వాటాతో కొంత కలిపి కూటమి సర్కార్ ఇల్లు నిర్మించుకునేవారికి ఆర్థిక సాయం అందిస్తోంది. పీఎం ఆవాస్ యోజన 2.0 కింద గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల నుంచి గత ఏడాది డిసెంబర్ వరకు దరఖాస్తులు ఆహ్వానించారు. అనంతరం దరఖాస్తులను కేంద్ర ప్రభుత్వ ఆమోదానికి పంపించారు. కేంద్రం నుంచి పర్మిషన్ వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం ఫైనల్ జాబితాను విడుదల చేయనుంది. పీఎం ఆవాస్ యోజన పథకం ద్వారా ఇల్లు నిర్మించుకునేవారికి ప్రభుత్వం రూ.2.39 లక్షల ఆర్థిక



సాయం అందిస్తుంది. ఇప్పటివరకు 10 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. వీటిని పరిశీలించాక 6.50 లక్షల మంది అర్హులుగా తేల్చారు. కేంద్రానికి ఈ జాబితా పంపించారు. అయితే కేంద్రం కూడా ఈ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తోంది. అనంతరం లబ్దిదారులను గుర్తించి దరఖాస్తులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. వచ్చే నెలలో లబ్దిదారుల జాబితాకు ఆమోదం తెలిపే అవకాశముందని గృహనిర్మాణశాఖ మంత్రి పార్థసారధి వివరించారు. సీఎం చంద్రబాబు ఆర్టీజీఎస్‌పై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో పార్థసారధి కూడా పాల్గొనగా.. పీఎం ఆవాస్ యోజన జాబితాపై చర్చించారు. అనంతరం పై విధంగా కీలక ప్రకటన చేశారు. అటు రాష్ట్రంలోని ఎల్పీజీ గ్యాస్ కొరత, సరఫరాపై చంద్రబాబు చర్చించారు. ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడిందని, ప్రత్యామ్నాయ మార్గాల వైపు ప్రయత్నాలు చేయాలన్నారు. పైప్డ్ నేచురల్ గ్యాస్, ఇండక్షన్ స్టవ్స్, ఇతర విద్యుత్ పరికరాలను ఉపయోగించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో ప్రతీ ఇంటికి పీఎన్‌జీ అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం-కాకినాడ పైన్ లైన్ పునరుద్దరణ చేపట్టడంపై కేంద్రమంత్రికి లేఖ రాయాలని అధికారులకు సూచించారు. నేచురల్ గ్యాస్ పాలసీ ఫర్ ప్రమోషన్ ఇన్ కమర్షియల్ సెక్టార్ విధానాన్ని వచ్చే కేబినెట్ సమావేశంలో తీసుకురానున్నట్లు తెలిపారు. ఇక అకాల వర్షాలపై పంట నష్టపోయిన రైతులను గుర్తించాలని, రైతు సేవా కేంద్రాల్లో జాబితాలను ప్రదర్శించాలని సూచించారు. ఈ నెల 31 నాటికి జాబితాను ప్రభుత్వానికి అందించాలని ఆదేశించారు. కలెక్టర్లు ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామన్నారు.



## ఆదిత్య కళాశాలలో సావిత్రి సినిమా సురూ

### శ్రీకాకుళం జిల్లాలో షూటింగ్ కు చిత్ర యూనిట్ ప్రాధాన్యత

**టెక్కలి మార్చి 24 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలంలోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల ఐతం లో సావిత్రి టైటిల్ గల సినిమాను షూటింగ్ను ప్రారంభించారు, బిగ్ బాస్ ఫేమ్ నటులు ఇందులో నటిస్తున్నారు. ఐతం కళాశాల లో శ్రీలక్ష్మి కృష్ణ ఫిలిం సిటీ యూనిట్ సమర్పిస్తున్న సా జ త్రి మూవీ టైటిల్, గోడపత్రికను కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి వి నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సినిమాకు కృష్ణ మాయ దర్శకత్వం వహిస్తున్నారు, నిర్మాతగా వి విజయ్ వ్యవహరిస్తున్నారు, ఈ సినిమాలో బిగ్ బాస్ సీజన్ 2 లో గుర్తింపు పొందిన సామ్రాట్ రెడ్డి, బిగ్ బాస్ సీజన్ 9 డిమాన్ పవన్, రాను బొంబాయి కి రాను పాట ద్వారా గుర్తింపు పొందిన లిఖిత, బిగ్ బాస్ సీజన్ 9 టెంపర్ వంశీలు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. సావిత్రి సినిమా షూటింగును నాలుగు రోజులపాటు ఆదిత్య కళాశాలలో నిర్వహిస్తున్నారు, అలాగే ఇచ్చాపురం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుతామని నిర్వాహకులు తెలిపారు, ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో షూటింగ్ నిర్వహించడం చాలా ఆనందదాయకమని భవిష్యత్తులో చిత్ర యూనిట్ మంచి విజయాలు సాధించాలని కళాశాల డైరెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏఎస్ శ్రీనివాసరావు ,డాక్టర్ డి యుగంధర్ జై సురేష్ కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, పిరియా రమేష్ కుమార్, ఎం మురళీధర్, చిత్ర యూనిట్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## సమర్థవంతమైన పాలన మోదీ కే సాధ్యం

### బిజెపి మండల అధ్యక్షుడు శివకుమార్

**కొయ్యూరు : (జయ జయహే)న్యూస్ మార్చ్ 25**

ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా దేశ ప్రజలు ఇబ్బందులు పడకుండా సమర్థవంతమైన పాలన నందించడం భారత ప్రధాని నరేంద్ర మోదీకే సాధ్యమవుతుందని బిజెపి కొయ్యూరు మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్, పాడేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మచ్చల మంగతల్లి, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌరీ పార్వతి పేర్కొన్నారు. మండలంలోని బాలారం గ్రామంలో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన మండల పదాధికారుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విపత్కర సమయాల్లో సైతం దేశ ఆర్థిక అభివృద్ధికి ఇబ్బందులు కలగకుండా ప్రధాని నరేంద్ర మోడీ సమర్థవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని కొనియాడారు. పశ్చిమ ఆసియా ఖండంలో కొనసాగుతున్న యుద్ధం నేపథ్యంలో ప్రపంచం వణుకుతున్నప్పటికీ భారత్ మాత్రం ధైర్యంగా ముందుకు సాగుతోందన్నారు. శాంతి చర్చల ద్వారా యుద్ధాన్ని ఆపడం ప్రపంచ దేశాలకు శ్రేయస్కరమని ఇరుదేశాల అధినేతలతో మోడీ మాట్లాడుతున్నారన్నారు. అనేక దేశాల్లో ఆర్థిక సంక్షోభం వెంటాడుతున్న భారతదేశంలో అటువంటి పరిస్థితులు రాకుండా కఠిన నిర్ణయాలు చర్యలు చేపడుతున్నారని ఇది బిజెపి ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతానికి సమిష్టిగా కృషి చేయాలని, గ్రామస్థాయి నుండే పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజా శ్రేయస్సుకు రైతు సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తోందని పాడేరు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మంగతల్లి పేర్కొన్నారు. ఇటీవల యాదవ సంఘం అల్లూరి జిల్లా అధ్యక్షునిగా నియమితులైన బిజెపి కొయ్యూరు మండలం మాజీ అధ్యక్షుడు మురుకుర్తి అప్పలరాజు దంపతులను, మహిళా మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమితులైన గౌరీ పార్వతిని నేతలు సాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సన్యాసిరావు, మహిళా నేత భవాని, పదాధికారులు మల్లేష్, చిన్ని రాజు ధార్మిక సంస్థల సేవా ప్రతినిధి డివిడి ప్రసాద్ పాల్గొన్నారు.

## వైసీపీని వెంటాడుతున్న

# 11వ నెంబర్

**(అమరావతి - జయజయహే)**

వైసీపీకి 11వ నెంబర్ అంటే ఇష్టం లేకుండా పోయింది. ఆ నెంబర్ ట్రోలింగ్ చేస్తూండటంతో ఏ విషయంలోనూ ఆ నెంబర్ తో లింక్ ఉండాలని అనుకోవడం లేదు. అందుకే పార్లమెంట్ లో తమకు కేటాయించిన గదిని కూడా మార్చుకున్నారు. పార్లమెంట్ భవనంలో రాజకీయ పార్టీలకు కేటాయించే కార్యాలయ గదుల విషయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి సంబంధించి ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తొలుత స్పీకర్ కార్యాలయం వైసీపీ ఎంపీల కోసం మొదటి అంతస్తులోని 11వ నంబర్ గదిని కేటాయించింది. అయితే, ఈ కేటాయింపుపై స్పందించిన ఆ పార్టీ ఎంపీలు, తమకు 11వ నంబర్ గది వద్దని, దానిని మార్చాలని కోరుతూ లోక్‌సభ స్పీకర్‌కు విన్నవించారు. పార్టీ ఎంపీల అభ్యర్థనను సానుకూలంగా పరిశీలించిన స్పీకర్ కార్యాలయం, వెంటనే 11వ నంబర్ గదికి బదులుగా పక్కనే ఉన్న 12వ నంబర్ గదిని వైసీపీకి కేటాయించింది. సాధారణంగా రాజకీయాల్లో అంకెలు, సెంటిమెంట్లు కీలక పాత్ర పోషిస్తాయి. వైసీపీ ఎంపీలు 11వ నంబర్ గదిని నిరాకరించడానికి ప్రధాన కారణం గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాలేనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌లో కూడా అదే సంఖ్యతో కూడిన గదిలో కార్యాలయాన్ని నిర్వహించడం వల్ల, ఆ ఎన్నికల ఫలితాలను ప్రత్యర్థులు గుర్తుచేస్తూ విమర్శలు చేసే అవకాశం ఉంటుందని ఎంపీలు భావించినట్లు తెలుస్తోంది. రాజకీయాల్లో ప్రస్తుతం 11 అనే సంఖ్యపై సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చలు, సెటైర్లు నడుస్తున్నాయి. పార్లమెంట్ వంటి అత్యున్నత వేదికపై తమ పార్టీ కార్యాలయానికి అదే నంబర్ ఉండటం వల్ల అనవసరమైన రాజకీయ విమర్శలు, ట్రోలింగ్ కు తావిచ్చినట్లవుతుందని వైసీపీ నేతలు భావించారు. తమ పార్టీ గౌరవానికి భంగం కలగకుండా ఉండాలనే ఉద్దేశంతోనే, సాంకేతిక , సెంటిమెంట్ పరమైన ఇబ్బందులను స్పీకర్ దృష్టికి తీసుకెళ్లి గదిని మార్పించుకున్నారు. సాధారణంగా పార్లమెంట్‌లో పార్టీల బలాబలాల ఆధారంగా గదుల కేటాయింపు జరుగుతుంది. సభ్యుల సంఖ్యకు అనుగుణంగా గదుల పరిమాణం, సౌకర్యాలు ఉంటాయి. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో లేదా సభ్యుల విన్నపం మేరకు సెంటిమెంట్లు, వాస్తు వంటి కారణాలను పరిగణనలోకి తీసుకుని గదులను మార్చడం గతంలోనూ జరిగిన సందర్భాలు ఉన్నాయి. ఈ క్రమంలోనే వైసీపీ ఎంపీల విజ్ఞప్తిని మన్నించి స్పీకర్ కార్యాలయం ఈ మార్పును చేపట్టింది. ప్రస్తుతం 12వ నంబర్ గదిలో వైసీపీ తమ పార్లమెంటరీ పార్టీ కార్యకలాపాలను ప్రారంభించనుంది.



## బీసీ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిన

# కూటమి ప్రభుత్వం

### సనపల రవీంద్ర భరత్

**విశాఖపట్నం: (జయ జయహే )**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వంలో వెనుకబడిన తరగతుల (బీసీ) కులాలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిర్లక్ష్యం, రాజకీయ దాడులు, కుతంత్రాలు మరియు సంక్షేమ చర్యలకు సంబంధించిన విషయాలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం విశాఖ జిల్లా అధ్యక్షులు సనపల రవీంద్ర భరత్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వం బీసీ సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు, బీసీ పరిరక్షణ చట్టం కోసం ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపాదనే తప్పా ఆచరణలో అలసత్వం పై ప్రశ్నించారు, బీసీ వర్గాల ప్రాథమిక అవసరాలను పట్టించుకోలేదని ఆరోపిస్తూ,రాజకీయ పోరాటాలలో బీసీ వర్గాలను పావులుగా వాడుకుంటూ వారి పైనే దాడులు చేస్తున్నారు అని అన్నారు రాష్ట్రంలోని బీసీ కులాల జీవితం, గౌరవం ప్రశ్నార్థకంగా మారుతోందని వారి సంక్షేమం పూర్తిగా ఈ కూటమి ప్రభుత్వం విస్మరించిందని చేనేత సహకార సంఘాలకు వాగ్దానం చేసిన పన్ను మినహాయింపులను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందడమే కాకుండా బీసీల కోసం వాగ్దానం చేసిన రూ.10,000 కోట్ల వార్షిక స్వయం ఉపాధి నిధిని పూర్తిగా అమలు చేయలేదని సనపల రవీంద్ర భరత్ విమర్శించారు.



## 15 ఆర్థిక సంఘం నిధులతో

# బోరు పైపులైన్లు రిపేర్లు

### సర్పంచ్ వెంకట పూర్ణిమ

**హుకుంపేట (:జయ జయహే).**

అల్లూరి జిల్లా హుకుంపేట మండలం పంచాయతీ లో రానున్న వేసవి ని దృష్టిలో పెట్టుకుని పలు చోట్ల పంచాయతీ 15 వ ఆర్థిక సంఘం నిధులు తో బోర్లు పైప్ లైన్ లు రిపేర్లు చేయడం జరిగిందని హుకుంపేట పంచాయితీ సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ పేర్కొన్నారు. అనంతరం త్రాగునీటి కొరకు కొత్త పైప్ లైన్ లు కూడా పలుచోట్ల వేయిస్తున్నామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విజయవాడ

# ఉగ్ర కుట్ర భగ్నం

మొదటి పేజీ తరువాయి...

అల్ మాలిక్ ఇస్లామిక్ యూత్ అనే పేరుతో ఒక రహస్య సంస్థను ఏర్పాటు చేసినట్లు విచారణలో వెల్లడైంది. స్థానిక యువతను ఉగ్రవాదం వైపు ఆకర్షించడం, వారిని రాడికలైజ్ చేయడం ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. సోషల్ మీడియా వేదికగా ఉగ్రవాద భావజాలాన్ని ప్రచారం చేస్తూ, యువతలో మతపరమైన ఉన్మాదాన్ని నింపేందుకు వీరు ప్రయత్నించారు. ముఖ్యంగా భారత జాతీయ పతాకం స్థానంలో ఐసిస్ పతాకాన్ని ఉంచాలంటూ వీరు చేసిన ప్రచారం తీవ్ర దుమారం రేపుతోంది. నిందితులపై నిఘా ఉంచిన కౌంటర్ ఇంటలిజెన్స్ సెల్ అధికారులు, పక్కా సమాచారంతో వారి నివాసాలపై దాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో అనేక ఎలక్ట్రానిక్ పరికరాలు, ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు , ఉగ్రవాద భావజాలానికి సంబంధించిన విద్రోహ పూరిత పత్రాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీరు విదేశీ హ్యాండ్లర్లతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు ప్రాథమిక ఆధారాలు లభించాయి. దీంతో ఈ ముగ్గురిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం వారికి జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. విజయవాడ కేంద్రంగా సాగుతున్న ఈ వ్యవహారం వెనుక ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో అధికారులు లోతుగా విచారిస్తున్నారు. వీరికి దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఉగ్రవాద ముఠాలతో సంబంధాలు ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ కు అప్పగించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ ఘటనతో విజయవాడ పోలీసులు అప్రమత్తమయ్యారు. అనుమానిత వ్యక్తుల కదలికలపై నిఘాను మరింత తీవ్రం చేశారు.

# కార్యదర్శుల అనధికార డిప్యుటేషన్లు మొత్తం రద్దు చేయాలి

- వచ్చే ఆరు మాసాల్లో గ్రామ, వార్డుల సరిహద్దులు నిర్ణయం
- స్వర్ణ గ్రామ, వార్డులలో 465 సేవలు అందించాలి
- జిల్లా ఇంచార్జి మంత్రి బాల వీరాంజనేయ స్వామి

**విశాఖపట్నం, మార్చి 24, జయ జయహే**



గ్రామ, వార్డు కార్యదర్శుల అనధికార డెప్యుటేషన్లు రద్దు చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి డా.బాల వీరాంజనేయ స్వామి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్లో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డుల పని తీరుపై జోనల్ కమిషనర్లు, ఎంపీడీవోలు ,సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎం. ఎన్. హరేంధిర ప్రసాద్, స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు డైరెక్టర్ శివప్రసాద్, ప్రభుత్వ విప్ గణబాబు, ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అక్రమ డెప్యుటేషన్లు రద్దు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డుల్లో ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ధ్యేయంగా సంబంధిత అధికారులు పనిచేయాలన్నారు. గ్రామ స్వర్ణ వార్డులు వచ్చిన తరువాత మొదటి సమావేశం విశాఖపట్నంలో నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ వార్డు కార్యదర్శుల ద్వారా 465 సేవలను ప్రజలకు అందిస్తున్నామన్నారు. స్వర్ణ గ్రామ వార్డుల్లో పని చేసేవారు ప్రజలకు సేవలు అందించడమే లక్ష్యంగా పని చేయాలన్నారు. రాబోయే ఆరు నెలల్లో స్వర్ణ గ్రామ వార్డులకు హద్దులు నిర్ణయిస్తామన్నారు. గ్రామ వార్డు కార్యదర్శల అనధికార డిప్యూటేషన్లు రద్దుచేసి తిరిగి వారినీ యధా స్థానాల్లో నియమించడానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే తప్పులు లేకుండా పూర్తి చేయాలని, తప్పులు జరిగితే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సర్వే వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం ఉండదని, ప్రభుత్వ అధికారులు చేస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలని కోరారు. కుటుంబ సర్వే, వాట్సాప్ సేవలు, మనమిత్ర ఆధార్ తదితర వాటిపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించాలని కోరారు. ఎంపీడీవోలు జోనల్ అధికారులు, జిల్లా అధికారులు సమర్థవంతంగా పర్యవేక్షణ చేసి ప్రజలకు వీలైనంత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అధికారి ఉ షారాణి, అడిషనల్ కమిషనర్ సత్యవేణి, జోనల్ అధికారులు, ఎంపీడీవోలు,పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు



## మూసీ నది ప్రక్షాళనకు పటిష్ట ప్రణాళిక అవసరం

(సి.హెచ్.ప్రతాప్)

హైదరాబాద్ మహానగర చరిత్రలో మూసీ నది ఒక ముఖ్యమైన స్థానం కలిగి ఉంది. ఒకప్పుడు ఈ నది నగరానికి జీవనాధారంగా నిలిచింది. పచ్చని తీరాలు, స్వచ్ఛమైన నీరు, సాగునీటి వనరుగా ప్రజలకు మేలు చేసిన మూసీ నది, నేడు కాలుష్యానికి ప్రతీకగా మారడం బాధాకరం. నగర విస్తరణ, నిర్లక్ష్యపూరిత పట్టణాభివృద్ధి, పారిశుద్ధ్య లోపాలు---ఇవి అన్నీ కలిసి మూసీని మురికి కాలువగా మార్చేశాయి. ఈ పరిస్థితిని మార్చాలంటే తెలంగాణ ప్రభుత్వం తక్షణమే పటిష్టమైన ప్రక్షాళన ప్రణాళికను అమలు చేయడం అత్యవసరం.

మూసీ కాలుష్యానికి ప్రధాన కారణం నగరంలోని మురుగునీరు నేరుగా నదిలో కలవడం. ప్రతిరోజూ లక్షల లీటర్ల మురుగునీరు సరైన శుద్ధి లేకుండా నదిలోకి చేరుతోంది. దీనితో నీరు మాత్రమే కాదు, నది తీర ప్రాంతాలు కూడా తీవ్రంగా కాలుష్యానికి గురవుతున్నాయి. ఈ పరిస్థితి ప్రజారోగ్యానికి ప్రమాదకరంగా మారింది. దుర్వాసన, దోమల పెరుగుదల, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు నగర ప్రజలను ఇబ్బంది పెడుతున్నాయి.

ఈ నేపథ్యంలో మూసీ నది ప్రక్షాళనకు సమగ్ర ప్రణాళిక అత్యంత అవసరం. మొదటిగా నగరంలోని అన్ని మురుగునీటి కాలువలను గుర్తించి అవి నదిలోకి చేరకుండా అడ్డుకోవాలి. మురుగునీటిని శుద్ధి చేసే ఆధునిక శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఇప్పటికే ఉన్న కేంద్రాలను విస్తరించడం, కొత్త కేంద్రాలను నిర్మించడం ద్వారా మురుగునీరు పూర్తిగా శుద్ధి అయిన తర్వాత మాత్రమే నదిలోకి విడుదల చేయాలి.

ఇక నది తీర ప్రాంతాల అభివృద్ధి కూడా ప్రక్షాళనలో కీలక భాగం కావాలి. తీరాలను శుభ్రపరచడం, చెట్లను నాటడం, ప్రజలకు విశ్రాంతి కోసం పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా మూసీ తీరాన్ని పునరుద్ధరించవచ్చు. ఇటువంటి చర్యలు పర్యావరణాన్ని రక్షించడమే కాకుండా నగరానికి అందాన్ని కూడా తెస్తాయి. ప్రపంచంలోని అనేక నగరాలు తమ నదులను పునరుద్ధరించి పర్యాటక కేంద్రాలుగా మార్చుకున్న ఉదాహరణలు ఉన్నాయి. హైదరాబాద్ కూడా ఆ దిశగా అడుగులు వేయాల్సిన సమయం వచ్చింది.


అలాగే మూసీ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత ముఖ్యమైనది. నదిలో చెత్త వేయకుండా ప్రజల్లో అవగాహన కల్పించాలి. పరిశ్రమలు, వాణిజ్య సంస్థలు పర్యావరణ నియమాలను కచ్చితంగా పాటించేలా కఠిన చర్యలు తీసుకోవాలి. పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన శిక్షలు విధించాలి.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే మూసీ పునరుద్ధరణపై దృష్టి సారించినప్పటికీ, ఆ ప్రయత్నాలు వేగవంతం కావాల్సిన అవసరం ఉంది. స్పష్టమైన ప్రణాళిక, సమన్వయంతో కూడిన అమలు, నిరంతర పర్యవేక్షణ---ఈ మూడు అంశాలు కలిసివస్తేనే మూసీ నది మళ్లీ జీవం పొందుతుంది.


మూసీ నది పునరుద్ధరణ అనేది కేవలం పర్యావరణ సమస్య మాత్రమే కాదు; అది హైదరాబాద్ భవిష్యత్తుతో ముడిపడిన అంశం. నగర అభివృద్ధికి, ప్రజారోగ్యానికి, పర్యావరణ సమతౌల్యానికి మూసీ ప్రక్షాళన అత్యంత అవసరం. తెలంగాణ ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అత్యున్నత ప్రాధాన్యంతో చేపట్టి వేగంగా అమలు చేస్తే, మూసీ నది మళ్లీ హైదరాబాద్ గర్వకారణంగా మారే రోజు దూరంలో ఉండదు.

# స్వాతంత్ర్య సమరయోధులు ఉషా మెహతా 106 వ జయంతి

### క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో రహస్య కాంగ్రెస్ రేడియో నిర్వహణ.
### బాల్యం, యవ్వనంలో గాంధీజీకి తోడు, నీడ.
### స్వాతంత్ర్యానంతరం విద్య, గాంధీయిజానికి అంకితం.
### పదవులనాశించని త్యాగమయి పద్మవిభూషణ్ డా.ఉషా మెహతా.




జవహర్ లాల్ నెహ్రూతో ఉషా మెహతా



రామ్ మనోహర్ లోహియా తో ఉషా మెహతా

గాంధీజీ "ఆలోచనలు - తత్వం" అను అంశంపై విద్యార్థిగా పరిశోధనలు చేసి, ప్రజలకు ప్రబోధించి, దానినే జీవిత లక్ష్యంగానెంచి జీవితాంతం ఆచరించి ఆదర్శంగా నిలచిన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, విద్యావేత్త, అసలుసిసలైన గాంధేయవాది ఉషా మెహతా 106 వ జయంతి సందర్భంగా స్ఫూర్తిదాయకమైన ఆమె జీవన గమనాన్ని మననం చేసుకుందాం.



గుజరాత్ లోని సూరత్ సమీపంలో గల సరస్ గ్రామంలో గెలిబెన్ హరిప్రసాద్ దంపతులకు 1920 మార్చి 25న జన్మించారు. ఐదేండ్ల చిరుప్రాయంలోనే గాంధీజీని కలసిన ఉషా మెహతా పై గాంధీజీ జీవిత శైలి, నిరాడంబరత చెరగని ముద్ర వేసాయి. 1928 లో సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా సాగిన కవాతులో తన ఎనిమిదవ యేట ఈమె "నేను సైతం" అంటూ పాల్గొని స్వాతంత్ర్య పోరాటంలో తొలి అడుగులు వేసింది. ఈమె తండ్రి బ్రిటిష్ ఇండియా ప్రభుత్వంలో న్యాయమూర్తిగా ఉన్నంతకాలం కుమార్తెను ప్రోత్సహించలేకపోయినా 1930 లో ఆయన పదవీ విరమణ చేయడంతో ఆ ప్రతిబంధకం తొలగి మరింత స్వేచ్ఛ లభించింది. ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరంగా గాంధీజీ ఆలోచనలు, తత్వమే తన జీవన విధానంగా సాగిన ఉషా మెహతా, బ్రిటిష్ వారు నిషేధించిన పుస్తకాలు, వ్యాసాలను రహస్యంగా పంపిణీ చేసేవారు. విల్సన్ కళాశాలలో తత్వశాస్త్రంలో డిగ్రీ పూర్తిచేసి న్యాయశాస్త్రం చదువుతుండగా క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొనడానికి చదువుకు స్వస్తి పలికారు. క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో సీనియర్ నాయకులు జైల్లో ఉంటే ఈమె రహస్య సమావేశాలనేర్పాటుచేసి ప్రసంగించేవారు. 1942 ఆగష్టు 14న రహస్య కాంగ్రెస్ రేడియో వ్యవస్థనేర్పాటు చేసి గాంధీజీ, పటేల్ వంటి నాయకుల ప్రసంగాల రికార్డులను ప్రసారం చేసి, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఈ కార్యక్రమంలో ఆమెకు ప్రముఖ సోషలిస్టు నాయకుడు రామ్ మనోహర్ లోహియా వంటి నాయకులు సహకరించారు. ఈ రేడియో కేంద్రాన్ని తరచూ మార్చుతూ బ్రిటిష్ వారి నుండి తప్పించుకొనేవారు. అయితే, 1942 నవంబర్ 12 న పోలీసులు ఈమెను అదుపులోకి తీసుకుని ఆరు నెలలు నిర్బంధించి న్యాయ స్థానములో ప్రవేశపెట్టారు. ఈమెకు నాలుగేళ్ల శిక్ష పడింది. బొంబాయి ప్రెసిడెన్సీ తాత్కాలిక ప్రభుత్వంలో హోం మంత్రిగా పనిచేసిన మురార్జీ దేశాయ్ ఈమెను ముందుగానే విడుదల చేయించారు. జైలు జీవితంలో ఈమె ఆరోగ్యం పాడవ్వడంతో 1947 ఆగష్టు 15 న భారతదేశ స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనలేకపోయారు.

స్వాతంత్ర్య భారతావనిలో ఉషా మెహతా పదవీ రాజకీయాలకు దూరంగా ఉండి పి.హెచ్.డి పూర్తిచేసి విల్సన్ కళాశాలలో లెక్చరర్ గా, ప్రొఫెసర్ గా, పౌరశాస్త్రం - రాజనీతి శాస్త్రం విభాగాలకు అధిపతిగా పనిచేసి 1980 లో పదవీ విరమణ చేసారు.

గాంధీజీ ఆలోచనలు తత్వాలపై అనేక పుస్తకాలు, వ్యాసాలను రాసిన ఈమె గాంధీజీ స్మారక ట్రస్టు, గాంధీజీ శాంతి ఫౌండేషన్ (న్యూఢిల్లీ) లకు అధ్యక్షులుగా పనిచేసారు. భారతీయ విద్యా భవన్ నిర్వహణకు తోడ్పాటునందించారు. స్వాతంత్ర్య భారత అర్ధశతాబ్ది ఉత్సవాల ప్రణాళిక రూపకల్పనలో జాతీయస్థాయిలో ప్రముఖ భూమికను పోషించారు.

క్విట్ ఇండియా పోరాటాన్ని గుర్తు చేసుకుంటూ జరిపే కార్యక్రమంలో ప్రతిఏటా ఈమె తప్పనిసరిగా పాల్గొనేవారు.

2000 సంవత్సరం ఆగస్టు 11 న తనువు చాలించిన ఈమె, దీనికి రెండు రోజుల ముందు జ్వరంతో బాధపడుతునే క్విట్ ఇండియా ఉద్యమం స్మృతి సమావేశంలో పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు.

ఉషా మెహతా స్వాతంత్ర్య పోరాటంలో నిర్వహించిన రహస్య కాంగ్రెస్ రేడియో ఇతివృత్తంగా హిందీలో " ఏ వతన్ మేరె వతన్ (ఓ దేశమా, నా దేశమా) సినిమా కూడా విడుదలైంది. ఈమె సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం దేశ రెండవ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ తో ఉషా మెహతాను 1998లో సత్కరించారు.

భారతదేశ స్వాతంత్ర్యం, విద్య, గాంధేయతత్వం, విలువలకోసం జీవితాంతం కృషిచేసిన ఉషా మెహతా భారతీయులకు చిరస్మరణీయురాలు. ఆదర్శ వనిత.

చౌధరి రాధాకృష్ణ
గాంధేయవాది,
జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ
అవార్డు గ్రహీత,
శ్రీకాకుళం, 9441451781



# భూసార పరీక్ష- రైతు భవిష్యత్తుకు రక్ష

### భూమి ఆరోగ్యంగా వుంటేనే రైతు ఆనందంగా వుంటాడు-- భూసార పరీక్షలతోనే రైతు భవిష్యత్‌కు భద్రత

రైతు జీవితం భూమిపై ఆధారపడిన జీవితం. భూమిలో జీవం ఉంటేనే పంటకు ప్రాణం ఉంటుంది. పంట బాగుంటేనే రైతు బాగుంటాడు దేశానికి అన్నం దొరుకుతుంది. కానీ దురదృష్టకరం ఏమిటంటే, రైతుకు మట్టిలో శక్తి మిగిలి ఉందో లేదో తనకు తెలియక వ్యవసాయాన్ని కష్టంగా కొనసాగిస్తున్నాడు.

పలువురు రైతులు అధిక దిగుబడి కోసం అధికంగా రసాయన ఎరువులు వాడుతున్నారు. పంటలు కోతకాకముందే భూమి అస్థిత్వాన్ని కోల్పోతోంది. శతాబ్దాలనాటి శక్తివంతమైన నేలలు నేడు చౌడు భూములుగా మారిపోతున్నాయి. ఇది కేవలం పంటల దిగుబడిపై ప్రభావం చూపడం కాదు, భవిష్యత్తు తరాలకు భూమిని ఉపయోగించలేనంతగా మారుతున్నాయి. మానవ ఆరోగ్యానికి ప్రమాదాన్ని తెచ్చిపెడుతోంది. ఇలాంటి స్థితిలో శాస్త్రీయంగా తీసుకోవాల్సిన తొలి మెట్టు -- భూసార పరీక్ష.

**భూమికి పరీక్ష అవసరం**

మనిషి అనారోగ్యంగా ఉన్నప్పుడు వైద్య పరీక్షలు చేయించుకొని చికిత్స తీసుకుంటారు. అలానే భూమికి ఆరోగ్య సంబంధ సమస్యలు ఉన్నప్పటికీ రైతులు దానిని గుర్తించలేక సాగు కొనసాగిస్తున్నారు. భూమిలో ఏ పోషకాలు తక్కువ? ఏవి ఎక్కువ? నేల పీహెచ్ స్థాయి ఎంత? చౌడు శాతం ఎంత? వంటి విషయాలు తెలుసుకోవాలంటే భూసార పరీక్షే మార్గం.

దీని ద్వారా భూమి ఆరోగ్య స్థితి తెలుసుకోవడానే కాక మట్టిలోని , నత్రజని ఫాస్పరస్, పొటాష్, వంటి ప్రధాన పోషకాలు ఇతర సూక్ష్మ పోషకాలు, సున్నం శాతం, మట్టిలో జీవకణాల స్థితి వంటి అంశాలు ఈ పరీక్షలో తేలుతాయి. దీని ఆధారంగా సరైన ఎరువులు, సరైన మోతాదులు రైతుకు సూచించబడతాయి. దీని ఫలితంగా:

వ్యయం తగ్గుతుంది,దిగుబడి పెరుగుతుంది,భూమి ఆరోగ్యంగా మారుతుంది,పంటల నాణ్యత మెరుగవుతుంది,భవిష్యత్ కోసం భూమి సంరక్షించబడుతుంది

**మట్టి నమూనా సేకరణలో పాటించాల్సిన ముఖ్యమైన సూచనలు:**

పొలంలో ఎరువులు వేసిన తర్వాత నెల రోజుల వరకు మట్టి సేకరించవద్దు. పంటకు నీరు పెట్టిన తర్వాత, నీడపడే ప్రదేశాలు, ఎరువుల కుప్పలున్న చోట, గట్లు, చెట్ల వద్ద మట్టి నమూ నాలు తీయరావద్దు.



ఖరీఫ్ సీజన్ లో పంట సాగు చేయక ముందు భూసార పరీక్షలకు మట్టి నమూనాలు సేకరించాలి.

పొలంలో వీ ఆకారంలో 15-20 సెంటీ మీటర్ల లోతున పారతో గుంత తీసి అందులో పై పొర నుంచి కింద వరకు ఒక పక్కగా మట్టిని సేకరించాలి.

పొలంలో మొత్తంగా 8-10 చోట్ల సేకరిం చిన మట్టిని ఒక చోట చేర్చి బాగా కలిపి నాలుగు భాగాలు చేయాలి. అందులో ఎదుటి భాగాలను మాత్రమే తీసుకోవాలి. ఈ విధంగా మట్టి అరకిలో వచ్చే వరకు చేస్తూ ఉండాలి.

ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు, గడ్డివేర్లను వేరు చేసి నీడలో అరబెట్టాలి.

మట్టి బాగా ఆరిన తర్వాత ప్లాస్టిక్ బ్యాగ్‌లో గానీ పాలిథిన్ కవర్‌లో గానీ నింపి రైతు వివరాలు రాసి భూసార పరీక్ష కేంద్రాలకు పంపాలి.

మట్టి సేకరణకు స్థానిక భూసార కేంద్రం సిబ్బంది సాయం తీసుకుంటే వారు రైతు పొలం వద్ద మట్టి నమూనాలను సేకరించి భూసార పరీక్ష కేంద్రాలకు పంపుతారు

**పండ్ల తోటల కోసం మట్టి నమూనా:**

1--2 మీటర్ల లోతు వరకు గుంట త్రవ్వి ప్రతి అడుగుకు నమూనా విడిగా సేకరించాలి.

ఎక్కడైనా గట్టి పొరలు ఉంటే, వాటి లక్షణాలను వేరుగా పేర్కొనాలి.



పండ్ల తోట భూసార పరీక్ష అని స్పష్టంగా నమూనాపై రాయాలి.

మట్టి నమూనాతో పంపవలసిన సమాచారం :

రైతు పేరు, గ్రామం, సర్వే నంబర్, మండలం
ప్రస్తుతం సాగు చేసిన పంట ఢ వాడిన ఎరువులు
తదుపరి వేసే పంట వివరాలు
నేలలో గమనించిన సమస్యలు
నీటి లభ్యత/ఎలుక్ట్రికల్ కనెక్టివిటీ
తనిఖీ కావాల్సిన పరీక్షలు: (సాధారణ / చౌడు / పండ్ల తోట)

ఈ మట్టిను సమీపంలోని వ్యవసాయ శాఖ భూసార పరీక్షా కేంద్రంకు పంపాలి వాటితో పాటు కొన్ని ప్రభుత్వం ఆమోదం పొందిన ప్రైవేట్ ల్యాబ్ లలో , కృషి విజ్ఞాన కేంద్రాలలో, వ్యవసాయ విశ్వవిద్యాలలో లో కూడా భూసార పరీక్షా కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి

**రైతు విజయం భూసారంతో మొదలవుతుంది!**

"పంటలో పోషకాలు పెంచాలంటే, భూమిలో పోషకాలను గుర్తించాలి. మట్టిని అర్థం చేసుకున్న రైతు కష్టాన్ని విజయంగా మార్చగలడు!"

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు**

కేంద్ర ప్రభుత్వం 2015లో "సాయిల్ హెల్త్ కార్డ్" పథకం ప్రారంభించింది. లక్షలాదిమంది రైతులకు మట్టిలోని పోషక స్థాయులను తెలిపే హెల్త్ కార్డులను అందించింది. కానీ పథకం ప్రారంభించి నేటికి దాని ప్రభావం ఆశించినంతగా కనిపించకపోవడానికి కారణం -- అవగాహన లోపం, వ్యవస్థాపక బలహీనత, భూసార పరీక్షా కేంద్రాల సరిగా పని చేయకపోవడం. రాష్ట్రప్రభుత్వాలు కూడా భూసార పరీక్షలపై క్షేత్ర స్థాయిలో రైతు భరోసా కేంద్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్నాయి ఇవి ఎంత వరకు సత్ఫలితాలను కల్పిస్తాయో చూడాలి

**భూమిని పరీక్షించండి, భవిష్యత్‌ను రక్షించండి**

ఈ రోజుల్లో వ్యవసాయం ఒక సవాలుగా మారింది. మారుతున్న వాతావరణం, సాగు ఖర్చులు, మార్కెట్ అస్థిరతల మధ్య రైతుకు ముందుకు వెళ్లాలంటే భూమిని అర్థం చేసుకోవాలి. ఆ అర్థం భూసార పరీక్షలతో మొదలవుతుంది. మట్టి మాట వినండి. దాన్ని పరీక్షించండి. దానికి అద్భుత ఫలితాలిచ్చే శక్తి ఇవ్వండి.

**ఎప్పుడు చేయించాలి**

రైతులు భూసార పరీక్షలను వర్షాధార భూములలో అయితే 3 సంవత్సరాల కోకసారి, నీటి వసతి ఉన్న భూములలో అయితే 3 పంటలకొక సారి చేయించుకోవడం మంచిది

ఖరీఫ్, రబీ సీజన్ ప్రారంభానికి ముందు అలాగే ఏదైన భూమిని మొదటి సారి సాగు చేసే ముందు భూసార పరీక్షలు చేయించుకోవడం తప్పని సరి

భూమి బాగుంటే రైతు బాగుంటాడులి
రైతు బాగుంటే దేశం బాగుపడుతుంది
భూమి బాగుండాలంటే
భూసారలిపరీక్ష తప్పనిసరిలిలి
సారవంతమైన భూమే రైతు ఆర్థిక ప్రగతికి మూలం

జి. అజయ్ కుమార్
వ్యవసాయ నిపుణులు



# పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రధమ వర్ధంతి సభ

**తూర్పుగోదావరి జిల్లా/ కొంతమూరు (జయ జయహే)**



వైయస్సార్సీపి క్రిస్టియన్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రెవ విజయ సారథి ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ ప్రగడాల ప్రధమ వర్ధంతి కొంతమూరు లో ఘనంగా నిర్వహించారు . ముఖ్య అతిథులుగా రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బొల్లవరపు జాన్ వెస్లీ, వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే జాన్ వెస్లీ రాష్ట్ర కార్యదర్శి రెవ. ఎం శ్రవణ్ కుమార్, ఉప కార్యదర్శి రెవ. వై రాజా, తూర్పుగోదావరి జిల్లా ఏడు నియోజకవర్గాల అధ్యక్షులు మండల కమిటీ సభ్యులు, జిల్లా క్రైస్తవ సేవకులు నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జాన్ వెస్లీ మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వంలో క్రైస్తవులకు రక్షణ కరువైందని సాక్షాత్తు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ సువార్తికుడు ప్రపంచవ్యాప్త క్రైస్తవ వేదాంత తత్వవేత్త పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని చాలా చులకనగా తీసుకున్నారని ఆయన మాట్లాడిన మాటల ద్వారానే అర్థమైందని చెప్పారు. ప్రవీణ్ పగడాల తమ సందేశాల ద్వారా ఎంతోమంది క్రైస్తవ యువతను ఉత్తేజితం చేశారని ఆయన యొక్క ఆశయాలను సిద్ధాంతాలను ఆయన లేకపోయినా మనందరం ఆచరించవలసిన అవసరం ఉందని తెలియజేశారు.క్రైస్తవుల పట్ల దళితుల పట్ల పేదవారిపట్ల ప్రేమ లేకుండా క్రైస్తవులకు ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి క్రైస్తవుడు అనేవాడు ఈ ఆంధ్ర రాష్ట్రంలో బ్రతకకూడదని కంకణం కట్టుకున్నట్లుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని సభను ఉద్దేశించి మాట్లాడారు. ఇంతవరకు ఒక్క క్రైస్తవుడిని కూడా నామినేటెడ్ పదవులలో ఈ ప్రభుత్వం నియమించలేదని దీనిని బట్టి క్రైస్తవుల సమస్యల పట్ల ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని అర్థమవుతుందని తెలియజేశారు.వైయస్సార్సీపి జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం క్రైస్తవులను అనగదొక్కాలని క్రైస్తవత్వంలో అధిక శాతం ఉన్నటువంటి దళితులను వారి కుటుంబాలను, ఇండ్లను ఖాళీ చేయించి రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని కూటమి ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా ఉందనిపిస్తోంది ఈ మధ్యకాలంలో రాజమండ్రి పట్టణంలో ఆదిరెడ్డి అప్పారావు వైయస్సార్సీపీ ద్వారా ఎమ్మెల్సీగా గెలిచి పార్టీని విడిచిపెట్టి తెలుగుదేశం పార్టీలో జాయిన్ అయి దళితుల ఓట్లతో తన కుమారుడు ప్రస్తుత ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు గెలిచిన విషయాన్ని విస్మరించి వాడ దాటిన తర్వాత బోడి మల్లయ్య అనే సామెత లాగా దళిత జాతికి చెందిన జాన్ అనే వ్యక్తి నీ చంపేస్తానని సభ్య సమాజం సిగ్గుపడే రీతిగా దుర్భాషలాడుతూ ఏ కుటుంబం అయితే ఈ జాన్ సహకారాన్ని అందుకున్నారో ఆ కుటుంబ యజమానురాలైన స్త్రీని భయభ్రాంతులకు గురిచేస్తూ తన కుమారుడు ఉద్యోగాన్ని తనకి ప్రభుత్వం లో ఉన్న పరపతిని బట్టి తీయించేస్తానని బెదిరిస్తూ ఒక చదువు లేని సంస్కారం లేని వ్యక్తుల మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఈ సభకు కన్వీనర్ గా జిల్లా అధ్యక్షులు రెవ. మారేళ్లపూడి విజయసారథి, జిల్లాఅధ్యక్షులు, జిల్లా సేవకులు, నాయకులు వ్యవహారించి పాస్టర్ ప్రవీణ్ ప్రగడాలకు ఘన నివాళులర్పించారు



## బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతానికి కృషి

**అల్లూరి జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు**

**అరకులోయ: జయ జయహే.**

అరకులోయ మండల కేంద్రంలోని బహుజన్ సమాజ్ పార్టీ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ మంగళవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. రాబోయే స్థానిక ఎన్నికలకు స్థానిక జిల్లా పరిధిలోని అన్ని మండల నుండి పంచాయితీ లా వరకు బహుజన్ సమాజ్ పార్టీ నుండి సర్పంచ్లు ఎంపిటిసిలు జెడ్పిటిసిలు పోటీ చేయుచున్నామని ఆయన పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ ఓ బి సి మైనారిటీ సహాయకారంతో రాజ్యాధికారం త్వరలో ప్రభుత్వం ఏర్పాటు చెయ్యనున్నట్లు తెలిపారు. కర్షక కార్మిక ఉద్యోగ సమస్య కొరకు పోరాటం చేస్తామని ఆయన తెలిపారు. బహుజన్ సమాజ్ పార్టీ అరకు వేలి మండల అధ్యక్షులుగా కొర్ర ప్రియాంక రాజ్ కు నూతనంగా నియమించడం జరిగిందని శెట్టి లక్ష్మణరావు అన్నారు. అనంతరం జిల్లా మండలాల వారీగా బహుజన్ సమాజ్ పార్టీ కు బలోపేతం కొత్త కమిటీలను నియమిస్తామని అందరు కలిసి కృషి చేయాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## కేజీహెచ్‌లో రూ. 2 కోట్ల విలువైన హార్ట్ లంగ్ మెషీన్ ప్రారంభం

**- గుండె చికిత్సలకు మెరుగైన వైద్యం**

**- ప్రారంభించిన మంత్రి శ్రీ వీరాంజనేయ స్వామి**

**విశాఖపట్నం, మార్చి 24, జయ జయ హే :**

కింగ్ జార్జ్ హాస్పిటల్ కార్డియోథొరాసిక్ సర్జరీ విభాగంలో రూ. 2 కోట్ల విలువైన ఆధునిక హార్ట్-లంగ్ మెషిన్ మరియు హీమోథెర్మ్ (టెంపరేచర్ కంట్రోల్ యూనిట్)ను మంగళవారం జిల్లా మంత్రి డోలా శ్రీ వీరాంజనేయ స్వామి ప్రారంభించారు. సుమారు రూ. 2 కోట్ల విలువైన ఈ పరికరాలను ఐసీఐసీఐ ఫౌండేషన్ సీఎస్సార్ నిధులతో అందించింది. ఈ సందర్భంగా జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి మాట్లాడుతూ ఆస్పత్రి చరిత్రను ప్రస్తావిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో మొదటిసారిగా ప్రత్యేక కార్డియాలజీ మరియు కార్డియోథొరాసిక్ విభాగాన్ని ఏర్పాటు చేసిన ఆసుపత్రి ఇదేనన్నారు. ఇది దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు దూరదృష్టి ఫలితమని తెలిపారు. ఈ సందర్భంగా కార్డియాలజీ విభాగానికి అదనంగా క్యాథ్ ల్యాబ్ మంజూరు చేయడం, సీఎస్సార్ ద్వారా కొత్త భవనాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ యంత్రం ద్వారా క్లిష్ట గుండె శస్త్రచికిత్సలను సురక్షితంగా నిర్వహించవచ్చని, అద్దె పరికరాలపై ఆధారపడకుండా ఖర్చులు తగ్గి, సేవలు నిరంతరంగా అందించవచ్చన్నారు. అలాగే ఎన్‌టీఆర్ వైద్య సేవ పథకం కింద పేద రోగులకు ఈ శస్త్రచికిత్సలు ఉచితంగా అందిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, ఎన్‌టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ వైస్ చైర్మన్ సీతంరాజు సుధాకర్ సూపరింటెండెంట్ డాక్టర్ ఐ. వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.ఎస్.ఎం. సంధ్యాదేవి, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్లు డాక్టర్ రాధా కృష్ణన్, డాక్టర్ జి. వాసవి లత, డీసీఎసఆరఎంఓ డాక్టర్ ఆర్.వి.ఎస్. కుమార్, అడ్మినిస్ట్రేటర్ బి.వి. రమణ పలువురు విభాగాధిపతులు హాజరయ్యారు.



## గత పొరపాట్లకు తావివ్వొద్దు

**చందనోత్సవం సమీక్షలో గంటా**

**విశాఖపట్నం, మార్చి 24: (జయ జయహే)**

సింహాచలేశుని చందనోత్సవంలో ఈసారి ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. చందనోత్సవంపై మంగళవారం కలెక్టరేట్ లో జరిగిన సమీక్షలో ఆయన జూమ్ ద్వారా పాల్గొన్నారు. గత ఏడాది చందనోత్సవం ముందు రోజు రాత్రి 11 గంటలకు గానీ రూ. 1,500, రూ. 1,000 టికెట్ల జారీ చేయలేదని, అలాంటి ఘటనలు పునరావృతం కానివ్వద్దని పేర్కొన్నారు. జారీ చేసే టికెట్లు కనీసం 3 రోజుల ముందు ఇవ్వగలిగితే దానికి తగ్గట్టు భక్తులు ప్రణాళికను రూపొందించుకుంటారని చెప్పారు. టికెట్ల జారీలో గందరగోళం కారణంగా డూప్లికేట్ ఆరోపణలు కూడా వచ్చాయన్నారు. ఎక్కువ రేటు టికెట్ల కొనుగోలు చేసిన వారికి క్యూ లైన్లలో ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎన్ని టికెట్ల ప్రింట్ చేశారు.. ఎన్ని పంపిణీ చేశారు.. అనే లెక్క ఖచ్చితంగా ఉండాలని, గత ఏడాది టికెట్ల వ్యత్యాసం ఇంకా తేలలేదన్నారు. తెల్లవారుజామున తొలి దర్శనం గంట ముందు జరిగేట్టు చూస్తే భక్తులకు గంట అదనంగా స్వామి వారి నిజరూప దర్శన అవకాశం కల్పించవచ్చని వివరించారు. చందనం గట్టిగా ఉంటే తొలి దర్శనం ఆలస్యమవుతుందని అర్చకులు తెలిపారు. ఉదయం అంతరాలయ దర్శనం ఒక గంటకు పరిమితం చేయాలని.. అవసరమైతే సాయంత్రం అరగంట పునరుద్ధరించ వచ్చన్నారు. పూర్తి స్థాయి ఈఓ ఉన్నందున ఈసారి చందనోత్సవం సమర్థంగా నిర్వహించాలని చెప్పారు.



## శ్రీ నూకాలమ్మ తల్లి ఉత్సవాన్ని జయప్రదం చేయండి: ఉత్సవ కమిటీ

**భీమిలి (జయ జయహే)**

గ్రామదేవత, పట్టణ ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నూకాలమ్మ తల్లి మారువారం ఉత్సవాన్ని జయప్రదం చేయాలని ఉత్సవ కమిటీ సభ్యులు గంటా నూకరాజు, మారోజు సత్యప్రసాద్ , శిల్లా కరుణాకర్ రెడ్డి, గాదు యస్వంత్, ఉసిరికల బంగార్రాజు లు కోరారు.మార్చి 17 నుండి 20వ తారీకు వరకు భీమిలి శ్రీ నూకాలమ్మ అమ్మవారి ఉత్సవాలు అందరి సహకారంతో ఘనవిజయం చేసామని, అదేవిధంగా ఈనెల 25వ తేది బుధవారం ఆలయ పూజారులు, ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించు మారువారం ఉత్సవాన్ని జయప్రదం చేసి తల్లి యొక్క ఆశీర్వాదాలు పొందాలని అన్నారు. ఈ సందర్భంగా భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు గంటా రవితేజ, భీమిలి ఇంచార్జ్ కోరాడ రాజబాబు, వైసీపీ భీమిలి ఇంచార్జ్ మజ్జి శ్రీనివాసరావు (చిన్నశ్రీను ), జనసేన ఇంచార్జి పంచకర్ల సందీప్, బిజెపి పార్టీ ఇంచార్జి జె. వి. కైలాస్ రెడ్డి, పోలీస్ కమీషనర్ శంకబ్రత భాగ్చి, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. మణికంఠ, అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎస్. అప్పలరాజు, ఆర్డీఓ కానల సంగీత్ మాధుర్, ఎమ్ఆర్ఓ పైల రామారావు, ఎంపిడిఓ వి. నరసింహారావు, జోనల్ కమీషనర్ మేకల విజయ్ కుమార్, భీమిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ టి. తిరుమల రావు, ఆలయం ఈఓ పద్మ తో పాటు తదితర అధికారులను, ప్రజాప్రతినిధులను ఉత్సవ కమిటీ సభ్యులు స్వయంగా కలసి ఆహ్వానించారు.




## దళిత గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

**దీర్ఘకాలిక దళిత సమస్యలు పరిష్కరం చూపాలి**

**రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులు సీతారాం కు వినతి**

**టెక్కలి మార్చి 24 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లాలో సుదీర్ఘకాలంగా పరిష్కారం లేని దళిత సమస్యలకు రాష్ట్ర ఎస్సీ కమిషన్ స్పందించి మారుమూల గ్రామాల్లోని దళిత మౌలిక సౌకర్యాలను కల్పనకు తక్షణమే కార్యాచరణ లు చేసి క్షేత్రస్థాయిలో అసంపూర్తిగా, పరిష్కారం లేని సమస్యలపై సహృదయముతో స్పందించి దళిత గ్రామాలు, వీధుల్లోని సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆంధ్ర ప్రదేశ్ సమతా సైనిక దళ్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు చల్లా రామారావు రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యులైన రావాడ సీతారాం కు తమ బృందంతో కలిసి వినతి పత్రం, శ్రీకాకుళం సమావేశంలో అందజేశారు. జిల్లాలోని కోటబొమ్మాళి మండలం కురుడు గ్రామంలో చాలా ఏళ్లుగా పరిష్కారం లేని దళిత స్మశాన వాటిక రహదారి లేక చాలా ఇక్కట్లు పడుతున్నట్లు గ్రామస్తులు కమిషన్ ప్రతినిధికి తమ గ్రామానికి దళితుల స్మశాన వాటిక రహదారి కల్పించాలని వారు వివరించారు, గ్రామంలో త్రాగునీరు లేక చాలా ఏళ్లుగా ఇబ్బందులు పడుతున్నారని, మురికి నీరు వెళ్లేందుకు కాలువలు లేక రోగాల బారిన పడుతున్నారని ప్రభుత్వం ఈ గ్రామానికి కనీస సదుపాయాలు కల్పించాలని చల్లా కమిషన్ ప్రతినిధికి విజ్ఞప్తి చేశారు, జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఎస్సీపై వివక్షత ఉందని సంబంధిత ప్రభుత్వ శాఖల సమన్వయంతో అవగాహన, చైతన్యం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచన విధానాల కార్యక్రమాలు నిర్వహించాలన్నారు, ముఖ్యమైన మౌలిక సౌకర్యాలైన మంచినీరు, రహదారులు, నిరుద్యోగ యువతీ యువకులకు చేతివృత్తులపై నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని కమిషన్ దృష్టికి చల్లా రామారావు తీసుకెళ్లారు, ఆయనతోపాటు కురుమాన సింహాచలం, బొడ్డపాటి కృష్ణారావు, తండ్యాల రమేష్, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.



## జనతా వారధి ద్వారా సమస్యలకు పరిష్కారం: కేఎన్ఆర్

**గాజువాక (జయ జయహే)**

బిజేపి జనతా వారధి కార్యక్రమం ద్వారా గాజువాక తహసీల్దార్ శ్రీనివాసరావుకి వినతి పత్రం అందజేసిన బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ మరియు గాజువాక ఇంచార్జ్ కరణంరెడ్డి నరసింగరావు. ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ బిజేపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సూచనల మేరకు ప్రజల సమస్యలను బిజేపి జనతా వారధి కార్యక్రమం ద్వారా సంబంధిత అధికారులకు తెలియజేసి వారి సమస్యలను పరిష్కారానికి బిజేపి తరపున కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా బానోజీతోట సర్వే నెంబర్ 86లో ఇనాం భూముల రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం టిడిపి రాష్ట్ర అధ్యక్షులు మరియు గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు కృషితో జీఓ నెంబర్ 45 వచ్చిందని తెలిపారు. దాని ప్రకారం రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బాదిత రైతులు నాగులకొండ కృష్ణచైతన్య , మద్ది బద్రీకృష్ణ , బిజేపి నాయకులు రామస్వామి, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన డీజిల్ ధరలను తగ్గించి మత్స్యకారులను ఆదుకోవాలి

**రాష్ట్ర ప్రభుత్వానికి వాసుపల్లి జానకిరామ్ విజ్ఞప్తి**

**విశాఖపట్నం :(జయ జయహే)**



గడిచిన కొద్ది రోజులుగా ఇరాన్ - అమెరికా / ఇజ్రాయిల్ దేశాల మధ్య కొనసాగుతున్న యుద్ధ ప్రభావం విశాఖ ఫిషింగ్ హార్బర్ పై పడింది. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి మర పడవలకు అవసరమైన డీజిల్ పై పెంచిన 24 రూపాయలను తగ్గించాలని..ఈస్ట్ కోస్ట్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోట్ ఓనర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజ్ఞప్తి చేస్తోంది. ఇది అంశమై అసోసియేషన్ అధ్యక్షుడు వాసుపల్లి జానకిరామ్ మంగళవారం మధ్యాహ్నం ఫిష్ ఇంకాబర్ లోని గంగమ్మ తల్లి ఆలయం సమీపంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యుద్ధానికి ముందు మర పడవలకు ఉపయోగించే డీజిల్ లీటర్ ధర లీటర్ కు 98 రూపాయలు ఉండేది అన్నారు. ప్రభుత్వం ఇటీవల మరో పడవలకు ఉపయోగించే డీజిల్ ను పారిశ్రామిక విభాగంలో చేర్చిందన్నారు. ఫలితంగా లీటర్ పై అమాంతంగా 24 రూపాయలు పెరిగి ప్రస్తుతం లీటర్ డీజిల్ ధర 122 రూపాయలుగా మారిందని పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితులలో మత్స్యకారులు జీవనం సాధించడమే కష్టంగా ఉందని.. పెరిగిన డీజిల్ ధరలు మత్స్యకారుల జీవితాల పై మరింత భారాన్ని మోపాయని ఆందోళన వ్యక్తం చేశారు. విశాఖపట్నం నుంచి 850 మరపడవలు వేటకు వెళతాయన్నారు. అయితే ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో వేటకు వెళ్లడం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. మత్స్యకారుల జీవన పరిస్థితులను అర్థం చేసుకొని ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోవాలని జానకి రామ్ విజ్ఞప్తి చేశారు.

# ఆంధ్ర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవానికి సర్వం సిద్ధం

### హాజరవుతున్న రాష్ట్ర గవర్నర్, చాన్సలర్ ఎస్.అబ్దుల్ నజీర్

### ముఖ్య అతిథిగా బ్యాంక్ అఫ్ అమెరికా వైస్ చైర్మన్ డాక్టర్ పూర్ణ చంద్రరావు సగ్గుర్తి

**ఆంధ్రవిశ్వవిద్యాలయం, మార్చి 24:(జయ జయహే )**





ఆంధ్రవిశ్వవిద్యాలయ 91,92వ సంయుక్త స్నాతకోత్సవానికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా జరగనున్న స్నాతకోత్సవ ఏర్పాట్లను వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ అధికారులతో కలసి స్వయంగా పర్యవేక్షించారు. వీసీ వెంట ఏయూ రెక్టార్ ఆచార్య పి.కింగ్, రిజిస్ట్రార్ ఆచార్య కె.రాంబాబు, అకడమిక్ డీన్ ఆచార్య కె.శ్రీనివాస రావు, ప్రిన్సిపాల్స్, డీన్‌లు తదితరులు పాల్గొన్నారు. వేదికను సుందరంగా పుష్పాలతో అలంకరించారు. కన్వెన్షన్ సెంటర్ సుందరంగా తీర్చిదిద్దారు. స్నాతకోత్సవంలో పట్టాలు తీసుకునే వారికి కూర్చోవడానికి సీటింగ్ ఏర్పాట్లు పూర్తిచేసి, వారితో వచ్చే కుటుంబ సభ్యులకోసం ప్రత్యేకంగా సీటింగ్ ఏర్పాటు చేశారు. ఇప్పటికే వీరికి అవసరమైన అడ్మిట్ కార్డులు, పాస్‌లను సంబంధిత విభాగాల సిబ్బంది పంపిణీ చేశారు. సాయంత్రం గవర్నర్ కాన్వాయ్ ట్రయల్ రన్, సెక్యూరిటీ సిబ్బంది కార్యక్రమ నిర్వహణపై ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేసారు. బుధవారం ఉదయం జరిగే స్నాతకోత్సవానికి ఏయూ చాన్సలర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ హాజరవుతున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర విద్య శాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొంటారు. స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్, ఏయూ పూర్వ విద్యార్థి డాక్టర్ పూర్ణచంద్రరావు సగ్గుర్తి హాజరవుతున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం తరపున ఆయనకు గౌవర డాక్టరేట్‌ను ప్రధానం చేస్తారు. సాహిత్య విభాగంలో విశేష సేవలకు గుర్తింపుగా కేంద్ర సాహిత్య అకాడమి అవార్డు గ్రహీత తల్లావజఝుల పతంజలి శాస్త్రి కి ఏయూ తరపున డాక్టరేట్ ప్రధానం చేయనున్నారు. స్నాతకోత్సవం ఉదయం 9 గంటలకు బీచ్‌రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ప్రారంభమవుతుంది. ఈ స్నాతకోత్సవంలో ఇద్దరు ఆచార్యులకు బెస్ట్ రీసెర్చ్ అవార్డులు, పిహెచ్‌డిలో రీసెర్చ్ మెడల్స్ 17 మందికి, రీసెర్చ్ ప్రైజ్‌లు 13 మందికి ప్రధానం చేస్తారు. 7గురు ఎం.ఫిల్ డిగ్రీలను, 441మంది పిహెచ్‌డి డిగ్రీలను అందుకుంటారు. యూజీ పీజీ మెడల్స్ 174, యూజీ పీజీ ప్రైజులు 437 అందిస్తారు. మెత్తం యూజీ పీజీ ప్రైజులు, మెడల్స్ 148 మందికి అందిస్తున్నారు.








## తితిదే ధార్మిక కార్యక్రమాలు ప్రారంభం

**కర్నూలు (జయ జయహే)**

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ ఆధ్వర్యంలో మిడుతూరు మండలం, రోళ్ళపాడు గ్రామంలోని శ్రీరామాలయం నందు ధార్మిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు ధర్మప్రచారకులు కె. సిద్దారెడ్డి శ్రీరామపట్టాభిషేకంపై ఉపన్యసించారు. తదనంతరం స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలను నిర్వహించారు. తితిదే ఇలాంటి కార్యక్రమాలను మారుమూల గ్రామాలలో కూడా ఏర్పాటు చేయడం అభినందనీయమని సర్పంచ్ పేరెడ్డి వేంకట రామిరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలు మంగళవారం నుండి శనివారం వరకు ప్రతిరోజు ఉపన్యాసం, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తితిదే హిందూ ధర్మప్రచార పరిషత్ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ నాగారెడ్డి రామస్వామి రెడ్డి, ధర్మప్రచారకులు బొంతు రామ్మోహన్, ధర్మప్రచార మండలి సభ్యులు అంబటి శివశంకర రెడ్డి, విశ్వహిందూ పరిషత్ నాయకులు ఎన్.చిన్న నారాయణ, అర్చకులు టి.మనోహర్ శర్మ, ఇ. వెంకటేశ్వర్లు గౌడు, ఇ. నారాయణ గౌడు, యోగి ఎల్లయ్యతో పాటు భజన మండలి సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.



## ఎమ్ మాకవరం పంచాయతీలో రెవెన్యూ సదస్సు

### గ్రామస్థుల సమస్యలకు గ్రామంలోనే పరిష్కారం

**కొయ్యూరు : (జయ జయహే )న్యూస్ మార్చి 25**

అల్లూరి జిల్లా ఎమ్. మాకవరం గ్రామపంచాయతీలో నేడు రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామస్థుల భూ సమస్యలు, ఆదాయ సంబంధిత ఇబ్బందులను పరిష్కరించే లక్ష్యంతో ఈ సదస్సును అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌ఓ మురళి బాబు, ఆర్‌ఐ రాజన్న దొర మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొని ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. గ్రామస్థులు భూమి పట్టాదారు పాస్‌బుక్స్, అడంగల్, 1-బి రికార్డుల్లో ఉన్న లోపాలు, భూ వివాదాలు, వారసత్వ మార్పులు, ఆక్రమణలపై తమ సమస్యలను తెలియజేశారు. అధికారులు సమస్యలను పరిశీలించి, కొన్నింటికి అక్కడికక్కడే పరిష్కారం చూపగా, మరికొన్ని సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు. అలాగే రేషన్ కార్డులు, పింఛన్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలపై వచ్చిన వినతులను కూడా స్వీకరించారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా గ్రామంలోనే సేవలు అందించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోడా చిన్నతల్లి రాజుబాబు, పెసా అధ్యక్షులు కొర్రు బంగారయ్య, వైసీపీ నాయకులు పొడుగు సూరిబాబు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జీవీఎంసీ రోడ్డును పార్క్‌గా మార్చేస్తున్న ఇంటి యజమానూలు

**అక్కయ్యపాలెం (జయ జయహే)**



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14 వ వార్డు రమా హాస్పిటల్ ప్రాంతంలో జీవీఎంసీ ఎంతో ప్రతిష్టాత్మకంగా సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు నిర్మిస్తుంటే ఇంటి యజమానులు మాత్రం దానికి విరుద్ధంగా రోడ్లు తవ్వేసి మొక్కలు నాటుతున్నారు అసలే చిన్న ఇరుకు రోడ్డులలో ఇంటి యజమానులురోడ్డు తవ్వేసి మొక్కలు నాటడం వల్ల బైక్ పార్కింగ్ చేసుకునే అవకాశం లేక రోడ్డు మధ్యలో బైకులు పార్కింగ్ చేయటం వలన రోడ్డంతా బ్లాక్‌అవుతుంది, దీనివల్ల అత్యవసరరంగా వెళ్లే వాహన దారులు స్కూల్ కి వెళ్లే పిల్లలు ఆటోలు రాక చాలా ఇబ్బందులు పడుతున్నారు . జీవీఎంసీ అధికారులు స్పందించి రోడ్డులు, డ్రైనేజీలు పాడు చేసే ఇంటి యజమానుల మీద వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు




## పంట నష్టపోయిన జీడీ రైతులకు పరిహారం చెల్లించాలి

**మాడుగుల మార్చి 24 జయ జయహే**

జీడి చెట్లు పూత వచ్చి పూర్తిగా జీడి పూత ఎండిపోయిందని పూత ఎండిపోవడంతో పంట నష్టం జరిగిందని కూటమి ప్రభుత్వం జీడు రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ మంగళవారం మాడుగుల మండలం శంకరం పంచాయతీ కృష్ణం పాలెం లో గిరిజనులు ఆందోళన చేపట్టారు. వీరికి మద్దతుగా ఆంధ్రప్రదేశ్ ఆదివాసి గిరిజన సంఘం ఐదోవ షెడ్యూల్ సాధన కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాద్యాక్షురాలు కె.భవాని మాట్లాడారు.

ఈసంవత్సరం అకాల వర్షాలు వల్ల,మంచు తెగులుతో జీడీతోటలు పూర్తిగా నాశనమయ్యాయని తెలిపారు. ఈ సంవత్సరం కాలం జీడి పైనె అదార పడ్డ గిరిజన రైతులు అప్పులు పాలు అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు ఎకారకు 30 వేలు చప్పున నష్టం పరిహారం చేల్లించాలని డిమాండ్ చేసారు,

పంటలను కూటమి ప్రభుత్వ గుర్తించక పోవడం దారుణ మన్నారు కోద్దిగోప్పో ఉన్న జీడీ పిక్కలకు మద్దతు ధర కేజీ 200 రూ/-ప్రకటించి రైతు సేవ కేంద్రాలు ద్వారా కోను గోలు చేయాల అన్నారు గత 5 సంవత్సరం నుండి వాతావరణ మార్పులు ఉష్ణో గ్రతలు పొగ మంచు,తెగుళ్ళు పిండినల్లి వంటి తదితర విపత్తులు వల్ల పూత, పింజ దెబ్బతిని తీవ్ర నష్టాలకు గురయ్యారని పేర్కొన్నారు.



## జిల్లాస్థాయి భాషా ఉత్సవాలలో మాడుగుల విద్యార్థుల ప్రతిభ

**మాడుగుల మార్చి 24 జయ జయహే**

జిల్లా స్థాయిలో నిర్వహించిన భాషా ఉత్సవాల పోటీలలో మాడుగుల మండలం విద్యార్థులు ప్రభుత్వ సాధించినట్లు అమ్మ మంగళవారం తెలిపారు. ఏడు మండలాలకు సంబంధించి చోడవరంలో ఈనెల 23వ తేదీన ఈ పోటీలు నిర్వహించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఇంగ్లీషుస్టోరీ టెల్లింగ్ లో కేజే పురం హై స్కూల్ విద్యార్థిని కె.పూజిత మొదటి బహుమతి, ఏ ప్రేమలత హిందీలో మొదటి బహుమతి సాధించారన్నారు. అలాగే జేడీపేట ఎంపీపీ స్కూల్ కు చెందిన కే సాయి దీక్షిత్ తెలుగులో రెండో బహుమతి సాధించింది అన్నారు. ఆ విద్యార్థులను ఎంఈఓలు ఆయ పాఠశాలల ఉపాధ్యాయులు అభినందించారు.



## ముస్లింలకు వాసుపల్లి రంజాన్ కానుక

**విశాఖపట్నం, మార్చి 24, జయ జయహే :**

రంజాన్ పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ దక్షిణ వైసిపి ముస్లిం నేతలు కార్యకర్తలతో మంగళవారం ఆత్మీయ కలయిక నిర్వహించారు. పండుగ అనంతరం కార్యాలయంలో వారితో కాసేపు ముచ్చటించారు. రూ.15,000తో పాటు స్వీట్ బాక్సులను రంజాన్ తోఫాగా అందజేశారు. కులమతాలకు అతీతంగా ఉన్న దక్షిణ నియోజకవర్గంలో ముస్లిం సోదరులతో ఉన్న తన బంధం బాల్యం నాటిదని గుర్తు చేశారు. ఇక్కడే పెరిగి చదువుకున్న నియోజకవర్గంలో ముస్లిం సోదరులు చూపిన ప్రేమ ఆప్యాయలతో ఎమ్మెల్యేగా రెండుసార్లు గెలిచానని గుర్తు చేశారు. మళ్లీ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంకై ఎదురుచూస్తున్న వారికి మంచి రోజులు రానున్నాయని ఈ సందర్భంగా వాసుపల్లి జోష్యం చెప్పారు. 39 వ వార్డు అధ్యక్షులు ముజీబ్ ఖాన్, స్టేట్ మాజీ డైరెక్టర్ షబీర బేగం,36 వార్డ్ అధ్యక్షుడు మహమ్మద్ షకీల్, సౌత్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాబ్జి, (మహమ్మద్ యాసీన్), సమక్షంలో ముస్లిం వైసీపీ కార్యకర్తలకు ఈ తోఫాను అందజేయడం జరిగిందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో దక్షిణ వైసీపీ సీనియర్ నాయకులు కార్యకర్తలు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ప్రారంభమైన బిజెపి శిక్షణా తరగతులు

**మాడుగుల మార్చి 24 జయ జయహే**

బిజెపి దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ కార్యక్రమం మంగళవారం మాడుగులలో ప్రారంభమైంది. రెండు రోజులపాటు ఈ కార్యక్రమంలో నిర్వహిస్తారు. దేశవ్యాప్తంగా మండల స్థాయిలో కార్యకర్తలకు శిక్షణ ఇచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సందర్భంగా 90 రోజులు పాటు గ్రామాలలో కార్యకర్తలు చేపట్టవలసిన కార్యక్రమాలు , రాష్ట్రంలో బిజెపి చేస్తున్న కార్యక్రమాలు, సోషల్ మీడియా విధివిధానాలు, స్పెషల్ ఇంసెంటివ్ రివిజన్ వంటి వాటిపై తొలిరోజు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి కార్యకర్త సభ్యులు డాక్టర్ జీవీ సత్యనారాయణ హాజరై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. మనకి బాత్ కార్యక్రమం సద్వినియోగపరచుకోవాలన్నారు. అలాగే సోషల్ మీడియా కన్వీనర్ కొణతాల ప్రసాద్, పార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రత్న భారతి తదితరులు కార్యకర్తలకు తగు సూచనలు చేశారు. మండల పార్టీ అధ్యక్షులు మేలిపాక స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పుట్టా గంగయ్య, మండల సంతోష్ సుబ్బలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి మండల సతీష్, వడ్డాది వరలక్ష్మి, గొల్లవిల్లి రాజేష్, రాజు, పి నాగేంద్ర, చల్లా సత్యనారాయణ, ఎస్ వెంకటరాజు, ఎం చాయారం, అప్పారావు తదితరులు పాల్గొన్నారు


# సీట్లు పెరిగితే రాజకీయ పార్టీలకు పండగే !

**రాజకీయ పార్టీలు కోరుకున్నట్లుగానేడిలీమిటేషన్‌కు రంగం సిద్ధం అవుతోంది. దీంతో పార్లమెంట్ సీట్లు, అసెంబ్లీ సీట్లు పెరగడం ద్వారా రాజకీయ పార్టీలకు బహుళ ప్రయోజనం కలుగనుంది. ఆయా పార్టీలకు మరికొందరు ఎంపిలు, ఎమ్మెల్యేలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పునర్విభజన జరితే బాగా ఆనందించేది రాజకీయ పార్టీలు తప్ప ప్రజలు కాదు. ఈ విభజన ద్వారా సీట్లు పెకిగితే ప్రజలకు ఒరిగేదేమీ లేదు. రాజకీయ నాయకుల్లో రిజర్వేషన్లు పెట్టాలి. గతంలో ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా పోటీ చేసిన వారు మరోమారు ఆ పదవులకు అనర్హులుగా ప్రకటించాలి. ఈ బిల్లులో అలాటి ప్రతిపాదన ఏదైనా పెడితే మంచిది. కేవలం రెండు టర్మ్‌లే పదవి అన్న రూల్ రావాలి. కానీ ఈ చట్టం తెస్తున్నవారు, తేవాలని కోరుకుంటున్న వారంతా పదవులకు అతుక్కుపోయిన వారే. అందువల్ల ఇప్పట్లో ఇది సాధ్యం కాదు. ఎంపిలు, ఎమ్మెల్యేలు పెరిగితే దేశం మీద మరింత ఆర్థిక భారం పడనుంది.**




జీతభత్యాలు, పెన్షన్లు తడిసి మోపెడు అవుతాయి. ఇదంతా ప్రజలు కట్టే పన్నులనుంచే చెల్లిస్తారు. కనీసం ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లు లేకుండా చేసినా మంచిదే. రెండేసి పెనషన్లు ముందుగా ఎత్తేయాలి. అదికూడా చేస్తారని అనుకోవడానికి లేదు. దేశం ఏమయినా ఫర్వాలేదు..వీరికి జీతాలు, పెన్షన్లు రావాల్సిందే. అయితే మహిళా రిజర్వేషన్ల వల్ల వారి సీట్లు పెరగడం, వారి ప్ఆరతినిధ్యం పెరగడం ఒక్కటే ఆనందించదగ్గ విషయం. ఇకపోతే దేశంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజనను 2011 జనాభా లెక్కల ఆధారంగా జరిపించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది. అలాగే.. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో మహిళలకు 33 శాతం కోటా కల్పించే మహిళా రిజర్వేషన్ చట్టాన్ని కూడా 2011 జనాభా లెక్కల ఆధారంగా అమలు చేసేందుకు సిద్ధమైనట్టు తెలుస్తోంది. ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే ఈ మేరకు రాజ్యాంగ సవరణ బిల్లులను ప్రవేశపెట్టే అవకాశాలున్నాయి. ఈ బిల్లుల ఆమోదం కోసం శని, ఆదివారాలు కూడా పార్లమెంట్ సమావేశాలు జరిపించాలని, అవసరమైతే సమావేశాలను ఏప్రిల్ 2 నుంచి మరో వారం వరకు పొడిగించాలని ప్రభుత్వం భావిస్తోంది. దక్షిణాది రాష్ట్రాల జనాభా ప్రాతిపదికన సీట్ల పెంపును వ్యతిరేకించడంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీని ప్రకారం ప్రతి రాష్ట్రంలోనూ ఇప్పుడున్న నియోజకవర్గాల్లో 50 శాతం అదనంగా నియోజకవర్గాలు చేరే అవకాశాలున్నాయి. ఫలితంగా లోక్‌సభ సభ్యుల సంఖ్య 816కు చేరే అవకాశం ఉంది. 816 సీట్లయితే.. అందులో 273 సీట్లు మహిళలకు రిజర్వు అవుతాయి. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. తెలంగాణలో లోక్‌సభ సీట్లు 25 లేదా 26కు, అసెంబ్లీ సీట్లు 178 లేదా 179కి పెరిగే అవకాశాలున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 25 నుంచి 37-38కి, అసెంబ్లీ సీట్లు 262-263కు పెరగొచ్చు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా దీనిపై తెలుగుదేశం, బిజూ జనతాదళ్, వైసీపీ, శివసేన (యూబీటీ), మజ్లిస్ తదితర పార్టీలతో చర్చలు జరిపారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో డిలిమిటేషన్ కూడా ఉ ంది. తెలుగు రాష్ట్రాల రాజకీయ నేతలు ఎంతో కాలంగా డీలిమిటేషన్ కోసం ఎదురుచూస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, సీట్ల పెంపు అన్నీ కూడా 2029 సాధారణ ఎన్నికల నుండి అమలులోకి రానున్నాయి. ఈ పరిణామంతో ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన రాజకీయ పార్టీల్లో నూతనోత్సాహం నెలకొంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. నాయకులు కూడా ఇప్పటి నుంచే గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటారు. బిజెపి కూడా యా రాష్ట్రాల్లో సీట్లు పెరగాలని, తమ ప్రాతినిధ్యం కూడా పెరగాలని కోరుకుంటోంది. ఇటీవల ఢిల్లీలో కేంద్ర మంత్రులు అమిత్ షా, కిరణ్ రిజిజు, అర్జున్ రామ్ మేఘవాల్ ఆధ్వర్యంలో జరిగిన ఎన్డీయే భాగస్వామ్య పక్షాల సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేవలం తెలుగు రాష్ట్రాలకే పరిమితం కాకుండా, దేశవ్యాప్తంగా లోక్‌సభ మరియు అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలను 50 శాతం మేర పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనికి సంబంధించిన బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టేలా పావులు కదుపుతోంది. ఈ క్రమంలో దేశవ్యాప్తంగా లోక్‌సభ స్థానాలు 543 నుండి 816కి పెరుగుతాయి. అన్ని రాష్టాల్లోని మొత్తం అసెంబ్లీ స్థానాలు 4,123 నుండి 6,185కి చేరుతాయి. ఇకప ఎపిలో ప్రస్తుతం ఉన్న 175 నుండి 263కి పెరుగుతాయి.ప్రస్తుతం ఉన్న 25 ఎంపి స్థానాలు 38కి పెరుగుతాయి. తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 నుండి 179కి పెరుగుతాయి.లోక్‌సభ స్థానాలు ప్రస్తుతం ఉన్న 17 నుండి 26కి పెరుగుతాయి. నియోజకవర్గాల పునర్విభజనకు 2011 లేదా 2027 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకునే అవకాశం ఉంది. వచ్చే ఏడాది మార్చి నాటికి దేశవ్యాప్తంగా జనగణన పక్రియ పూర్తి కానుంది. ఆ నివేదిక రాగానే పునర్విభజన పనులను వేగవంతం చేయాలని అధికారులు భావిస్తున్నారు. సాధారణంగా జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల పెంపులో అన్యాయం జరుగుతుందనే ఆందోళన ఉంది. అయితే, అన్ని రాష్టాల్లోనూ సమానంగా 50 శాతం సీట్లు పెంచడం ద్వారా ఈ వ్యత్యాసాన్ని తగ్గించవచ్చని కేంద్రం అంచనా వేస్తోంది. ఈ ప్రతిపాదనపై ప్రతిపక్ష కాంగ్రెస్ మరియు ఇతర మిత్రపక్షాల స్పందన ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే పెంపుదల అందరూ కోరుకుంటున్నదే కనుక ఇందులో ఏకాభిప్రాయం తప్పకుండా వస్తుంది. మిగా విషయాల్లో కానరాదు.



# డ్రగ్స్ విపత్తుకు తక్షణ చర్యలు అవసరం

(సి.హెచ్.ప్రతాప్)

**తెలంగాణలో ఇటీవల వెలుగులోకి వచ్చిన డ్రగ్స్ పార్టీ ఘటన సమాజాన్ని తీవ్రంగా కుదిపేసింది. ఫామ్‌హౌస్‌లో జరిగిన ఈ పార్టీలో ప్రభావవంతులైన వ్యక్తులు, రాజకీయ వర్గాలకు చెందినవారు పాల్గొన్నారనే ఆరోపణలు వెలుగులోకి రావడం ఈ సమస్య ఎంత లోతుగా వ్యాపించిందో తెలియజేస్తోంది. ఇది కేవలం ఒక సంఘటనగా కాకుండా, రాష్ట్రంలో పెరుగుతున్న డ్రగ్స్ విపత్తుకు ఒక హెచ్చరికగా భావించాలి.**



ఒకప్పుడు నగర యువతకు మాత్రమే పరిమితమై ఉ ందని భావించిన డ్రగ్స్ వినియోగం ఇప్పుడు అన్ని వర్గాలకు విస్తరిస్తోంది. ముఖ్యంగా ప్రభావవంతుల వర్గాల్లోకి చొరబడడం పరిస్థితిని మరింత ప్రమాదకరంగా మార్చుతోంది. ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాల్సిన వ్యక్తులే ఇలాంటి కార్యకలాపాల్లో ఇరుక్కోవడం సమాజానికి చెడు సందేశాన్ని ఇస్తుంది. ఇది యువతపై ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంది.

డ్రగ్స్ సమస్యను కేవలం చట్టపరమైన సమస్యగా మాత్రమే చూడడం సరిపోదు. ఇది ఒక సామాజిక, ఆర్థిక, ఆరోగ్య సంబంధిత విపత్తు. మత్తు పదార్థాల వినియోగం వ్యక్తుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది, కుటుంబాలను విచ్ఛిన్నం చేస్తుంది, సమాజంలో నేరాల రేటును పెంచుతుంది. ముఖ్యంగా యువతలో వ్యసనం పెరగడం భవిష్యత్తు తరాలకు ప్రమాద సంకేతం.

ఈ నేపథ్యంలో ప్రభుత్వం మరియు చట్ట అమలు సంస్థలు తక్షణ చర్యలు తీసుకోవాలి. డ్రగ్స్ సరఫరా గొలుసును పూర్తిగా విచ్ఛిన్నం చేయడం అత్యంత అవసరం. సరఫరాదారులు, మధ్యవర్తులు, రవాణా నెట్‌వర్క్‌లను గుర్తించి కఠినంగా శిక్షించాలి. అదే సమయంలో వినియోగదారులపై కూడా సమానంగా చర్యలు తీసుకోవాలి. ప్రభావవంతులైన వ్యక్తులకు ప్రత్యేక మినహాయింపులు ఇవ్వడం సమాజంలో న్యాయవ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీస్తుంది.

ఇటీవల జరిగిన డ్రగ్స్ పార్టీ ఘటన ఈ విషయంలో ఒక కీలక పాఠాన్ని నేర్పింది. కేవలం చిన్న స్థాయి పేడ్లర్లను పట్టుకోవడం ద్వారా సమస్య పరిష్కారం కాదు. పెద్ద నెట్‌వర్క్‌లను బహిర్గతం చేసి మూలాలను అణచివేయడం అవసరం. ఇందుకు ఇంటెలిజెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాలి, అంతర్రాష్ట్ర మరియు అంతర్జాతీయ సహకారాన్ని పెంచాలి.

అవగాహన కార్యక్రమాలు కూడా సమాంతరంగా కొనసాగాలి. విద్యాసంస్థలు, కుటుంబాలు, సమాజం కలిసి యువతలో మత్తు పదార్థాల ప్రమాదాలపై చైతన్యం కల్పించాలి. పునరావాస కేంద్రాలను బలోపేతం చేసి వ్యసనగ్రస్తులకు తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చే అవకాశాన్ని కల్పించాలి.

డ్రగ్స్ విపత్తు ఒక రోజు సమస్య కాదు; దీన్ని అరికట్టడానికి నిరంతర కృషి అవసరం. కఠిన చట్టాలు, సమర్థవంతమైన అమలు, రాజకీయ సంకల్పం---ఈ మూడు కలిసినప్పుడే ఫలితం ఉంటుంది. తెలంగాణలో ఇటీవల జరిగిన ఘటన ఒక హెచ్చరిక. ఇప్పటికైనా తక్షణ చర్యలు తీసుకోకపోతే ఈ విపత్తు మరింత విస్తరించే ప్రమాదం ఉంది.

సమాజాన్ని రక్షించాలంటే డ్రగ్స్‌పై యుద్ధాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.



## ఘనంగా మంత్రి అనిత
# జన్మదిన వేడుకలు

అనకాపల్లి జిల్లా/ పాయకరావుపేట (జయ జయహా

రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత జన్మదినం సందర్భంగా అనకాపల్లి జిల్లా టీడీపీ అధ్యక్షులు,ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ,ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర ,జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు మంత్రి నివాసం లో అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి చిత్ర పటం అందించి శాలువ తో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలియచేసారు . ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా టీడీపీ ఉ పాధ్యక్షులు కాయల మురళి,జిల్లా టీడీపీ మహిళా నాయకులు పెదపాటి కల్యాణి,బత్తుల లక్ష్మి,టీడీపీ సీనియర్ నాయకులు పైలా గోపి,కాంద్రేగుల దీనబంధు,జొన్నాడ సురేష్,ఎండపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# భద్రాద్రిలో కళ్యాణోత్సవానికి భారీగా ఏర్పాట్లు

## 27న కళ్యాణం, 28న పట్టాభిషేక మహోత్సవాలు

భద్రగిరిలో శ్రీరామనవమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేం దుకు చురుకుగా ఏర్పాట్లు సాగుతున్నాయి. ఈ మేరకు జిల్లా యంత్రాంగం నిమగ్నమయ్యింది. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం కూడా ఆదేశించింది. గవర్నర్, సిఎంలకు కూడా ఇప్పటికే ఆహ్వానాలు అందచేశారు. 27న జరిగే సీతారాముల కల్యాణం, 28న జరిగే మహా పట్టాభిషేకం కార్యక్రమాలను ఎలాంటి లోటుపాట్లు, అవాంఛనీయ సంఘటనలకు తావివ్వకుండా పూర్తిచేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అధికారులను ఆదేశించారు. దేవాదాయ శాఖ డైరెక్టర్ హనుమంతరావుతో కలిసి ఆమె హైదరాబాద్ నుంచి వీడియోకాన్ఫరెన్స్ నిర్వంహించారు. ఈ వీసీకి భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి కలెక్టర్ అంకిత్, సబ్‌కలెక్టర్ మృణాల్ శ్రేష్ట హాజరయ్యారు. ఈ సందర్భంగా శైలజారామయ్యర్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి తగిన కార్యాచరణతో పని చేయాలన్నారు. ఇక నవమి రోజున 27న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భద్రాద్రి రానున్నారని, అదేరోజు ఆయన చేతుల మీదుగా ఆలయాభివృద్ధి పనులకు భూమి పూజ కార్యక్రమం ఉ ంటుందని.. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లతో పాటు శిలాఫలం ఏర్పాటు పనులు పూర్తి చేయాలన్నారు. ఇక పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ , తదిత భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. మిథిలా స్టేడియంలో ప్రజాప్రతినిధులు, వీవీఐపీలు, వీఐపీలతో పాటు రామయ్య దర్శనానికి వచ్చే సాధారణ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.

శిఇప3.తూణభద్రాచలంలో మిథిలా స్టేడియంలో జరుగుతున్న శ్రీరామనవమి ఏర్పాట్లను కలెక్టర్ అంకిత్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేడియంలో విధులు నిర్వహించే సెక్టార్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. 26న ఉదయం 9గంటల వరకు సబ్‌కలెక్టరు కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. సక్రమంగా విధులు నిర్వహించాలని, భక్తులకు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. వీవీఐపీ, వీఐపీలకు బస చేసే అతిథి గృహాలకు నియమితులైన సెక్టారల్ అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్న పిల్లలు, మహిళలు, సీనియర్ సిటిజన్లు, అనారోగ్యంతో ఉన్న వారి పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వీఐపీల వెంట వచ్చే సిబ్బంది ఎవరైనా గొడవలకు దిగితే పోలీసు సహకారం తీసుకొని సర్దుబాటు చేయాలని, దేవుడి దగ్గర అందరూ సమానమే అన్నారు. ఈ కార్యక్రమాల్లో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, ఎస్పీ రోహిత్‌రాజు, సబ్‌కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, శిక్షణ కలెక్టర్ సౌరభ్ శర్మ, ఏఎస్పీ విక్రాంత్‌కుమార్‌సింగ్, డీఆర్‌డీవో విద్యాచందన, తదితరులు పాల్గొన్నారు.



## దొండపండు లాంటి
# పెదాల కోసం ఇంటి చిట్కాలు

'చెలి అధరాలు లేత పూ రేకులు..” దొండ పండు లాంటి పెదవే నీదీ.. అంటూ పెదాల అందాన్ని ఎందరో సినీకవులు వివిధ రకాలుగా వర్ణించడం మనం చూశాం. అయితే, అంత అందమైన పెదాలను అందంగా కాపాడుకోవడం కూడా ముఖ్యమే కదా? ఎండలో ఎక్కువగా తిరగడం, లిప్‌స్టిక్‌లు అతిగా వాడటం, కాఫీ, టీలు ఎక్కువసార్లు తీసుకోవడం... వాంటి వాటివల్ల పెదాలు నల్లగా మారిపోతుంటాయి. ఈ సమస్యను ఎలా అధిగమించాలి? నిపుణులు ఏం అంటున్నారు. ఇప్పుడు తెలుసుకుందాం.

ఇంట్లోనే ఇలా ట్రై చేయండి : పెదాలపై కాస్త నలుపు తగ్గాలంటే బీట్‌రూట్ జ్యూస్, దానిమ్మ గుజ్జుతో పాటుగా కొత్తిమీర రసాన్ని రోజూ పెదాలపైన రాస్తూ ఉండాలని నిపుణలు చెబుతున్నారు. వీటిని వాడటం ద్వారా పెదాలు ఎర్రగా మారే అవకాశాలుంటాయంటున్నారు. దీంతో పాటు తేనె, నిమ్మరసం, గ్లిజరిన్ కలిపి రాసుకోవడం వల్ల నలుపు రంగు తగ్గుతుందని సూచిస్తున్నారు.

మాయిశ్చరైజేషన్ : పెదాలకు తగినంత తేమ లేకపోవడం వల్ల కూడా నల్లగా మారతాయంటున్నారు నిపుణులు. దీనికోసం లిప్ బామ్, బాదం నూనెని అప్లై చేయడం వల్ల పెదాలకు తగినంత తేమ అందుతుందని సూచిస్తున్నారు. దాంతో పాటు రోజూ 8 నుంచి 10 గ్లాసుల నీళ్లు తాగితే మంచి ఫలితాలుంటాయని సూచిస్తున్నారు.

స్క్రబింగ్ : ఒక్క వేళ మీ పెదాలకు స్క్రబింగ్ ఏంటనుకుంటున్నారా? స్క్రబింగ్ అంటే చర్మానికి చేసినట్టు కాకున్నా 'ఎక్స్‌ఫోలియేషన్' చేయాలని నిపుణులు సూచిస్తున్నారు. అదెలా అంటే... మెత్తని బ్రిజిల్స్ ఉన్న బ్రష్ తీసుకోవాలి. పెదాలను కాస్త తడి చేసుకొని, ఆ తరువాత ఆ బ్రష్‌తో పెదాలను రుద్దాలి. తర్వాత లిప్ బామ్ రాసుకోవాలి. ఇలా రోజూ రాత్రి పడుకునే ముందు చేయడం వల్ల పెదాలు అందంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

హెల్దీ డైట్ : పెదాలు ఆరోగ్యంగా కనిపించాలంటే మీరు తినే ఆహారం మీద కూడా దృష్టి సారించాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. దీని కోసం పండ్లు ఎక్కువగా తీసుకుంటూ ఉండాలని సూచిస్తున్నారు. ఖర్జూరాలను నీటిలో నానబెట్టి ఆ నీటిని తీసుకోవడమూ మంచిదని, దీనికోసం ఒక కప్పు వేడినీటిలో ఆరు ఖర్జూరాలను నానబెట్టి అరగంట పాటు ఉంచుకోవాలి. తర్వాత ఆ నీళ్లను తాగితే మీ పెదాలు ఆరోగ్యంగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

ఎండ నుంచి కాపాడుకోండి : పెదాలు నల్లబడటానికి ఎండ కూడా ఓ కారణంగా నిపుణులు చెబుతున్నారు. అందుకే మీ పెదాలను ఎండ నుంచి కాపాడుకోవాలిని సూచిస్తున్నారు. సన్‌స్క్రీన్ లోషన్‌ని వాడాలని.. ఎండ మరీ ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లకపోవడం, వెళ్లాల్సి వస్తే స్కార్ఫ్ లాంటివి ఉపయోగించడం వల్ల పెదాలు నల్లగా మారకుండా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

## ఒత్తిడిని తగ్గించే
# యోగాసనాలు

ఈ రోజుల్లో మానసిక ఒత్తిడితో చాలా మంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శారీరక శ్రమ లేకపోతే ఒత్తిడి పెరుగుతుంది. ఫలితంగా అధిక బరువు. దాంతో జీవక్రియలు నెమ్మదించడం, హార్మోనుల్లో అసమతుల్యత వంటి సమస్యలు ఏర్పడతాయి. అలాంటి వారిలో ఒత్తిడిని తగ్గించేందుకు యోగా ఏంతో ఉపయోగపడుతుందంటున్నారు నిపుణలు. ఆ ఆసనాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

ఒత్తిడి, నిద్రలేమి, పనిభారంతో ఈ రోజుల్లో అనేక మంది నేడు మానసిక సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వాటిని నిర్లక్ష్యం చేస్తే నాడీ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తాయంటున్నారు నిపుణులు. దాంతో బైపోలార్ డిజార్డర్ వచ్చే ప్రమాదం ఉందని ప్రముఖ యోగా గురు అంటున్నారు. అయితే, ఈ సమస్య చిన్నవాళ్లతో పోలిస్తే పెద్ద వయసు వాళ్లలోనే ఎక్కువగా కనిపిస్తుందంటున్నారు. వారిలో అనారోగ్య కారణాల వల్ల కూడా ఈ సమస్యలు రావచ్చంటున్నారు. దీని నుంచి బయటపడటానికి మార్జారాసన మంచి ఉపశమనం లభిస్తుందని ఆమె చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 'మార్జారాసనం' ఎలా వేయాలి. ఈ ఆసనం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉంటాయో ఇప్పుడు తెలుసుకుందాం.

**మార్జారాసనం**


మొదట రెండు మోకాళ్లపై నేల మీద నిలబడాలి, అనంతరం నెమ్మదిగా చేతులను ఫొటోలో చూపిన విధంగా నేలపై ఆనించాలి. ఈ క్రమంలో అరచేతులను భుజాలకు సమాంతరంగా ఉండేట్టుగా చూసుకోవాలి. రెండు కాళ్ల తుంటి భాగాల మధ్య దూరం ఉండేలా చూడాలి. నెమ్మదిగా ఊపిరిని పీల్చుకొంటూ తలను పైకి లేపి వెనకకు వంచుతూ, నాభి భాగాన్ని నేల వైపునకు ఒత్తాలి. అలాగే తీసుకున్న గాలిని బయటకు వదులుతూ... తలను కిందకి వంచి వీపు భాగాన్ని గోపురం ఆకారంలో పైకి లేపి ఉంచాలి. ఎలాంటి కుదుపులు లేకుండా శ్వాసను అనుసంధానం చేస్తూ... అలా చేయగలిగినంతసేపటివరకూ చేయాలి. అనంతరం నెమ్మదిగా శశాంకాసనంలో విశ్రాంతి తీసుకోవాలి.

ఇలా చేయండం వల్ల కలిగే ప్రయోజనాలు : పెద్దవారిలో వచ్చే మూడ్ స్వింగ్స్ తగ్గిస్తుందని శిరీష తెలిపారు. తద్వారా మానసిక ప్రశాంతతనిస్తుందని ఆమె చెబుతున్నారు. శ్వాస వ్యవస్థ మెరుగుపడటంతో పాటుగా మణికట్టు, భుజాలు, వెన్నెముక దృఢత్వాన్ని సంతరించుకుంటాయని పేర్కొన్నారు. జీవక్రియ పెరుగుతుందని తెలిపారు. వీటితో పాటు చిరుధాన్యాలూ, తృణధాన్యాలూ, పండ్లూ, ఆకుకూరలూ నట్స్ వంటివి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని ఆమె సూచించారు.

జాగ్రత్తలు : మెదడు, వెన్నెముక సర్జరీలు అయినవారు ఈ ఆసనానికి దూరంగా ఉండాలని శిరీష సూచిస్తున్నారు.



గోముఖాసనం



మార్జారాసనం

**గోముఖాసనం:**

ముందుగా కాళ్లను నేలకి సమాంతరంగా చాచి కూర్చోవాలి. అనంతరం కుడి మడమను ఎడమ కాలి తుంటిభాగం తగిలే విధంగా, ఎడమ మడమను కుడికాలి తుంటిభాగానికి దగ్గరగా వచ్చేలా పైన ఫొటోలో చూపిన విధంగా తీసుకురావాలి. అనంతరం రెండు మోకాళ్లు ఒకదానిపై ఒకటి వచ్చేలాగా చూసుకోవాలి. ఒత్తిడి లేకుండా కాళ్లను సర్దుబాటు చేసుకుంటూ వెన్నెముక నిటారుగా ఉంచుకోవాలి. అనంతరం శ్వాస మామూలుగా తీసుకుంటూ... రెండు చేతులను వీపు వెనక్కి పెట్టి రెండు చేతుల వేళ్లనూ లాక్ చేయాలి. చేతులు అందనప్పుడు తువాల లేదా యోగాబెల్ట్ సాయం ద్వారా లాక్ చేసుకోవచ్చు. తల, వెన్నెముక నిదానంగా ఉండేట్లుగా సరిచేసుకోవాలి. ఈ ఆసనంలో నిమిషం పాటు ఉండాలి, కొత్తగా ప్రయత్నించే వారు మాత్రం 40సెకన్లు ఉండి నెమ్మదిగా యథాస్థితికి వచ్చి శవాసనంలో విశ్రాంతి తీసుకోవాలని యోగా గురు వెల్లడించారు.

ఉపయోగాలు : మధుమేహంతో పాటుగా సయాటికా ఉన్నవారికి ఈ ఆసనం బాగా పనిచేస్తుందని శిరీష తెలిపారు. ఈ ఆసనం వేయడం ద్వారా కాలేయానికి మంచిదని వెల్లడించారు. శరీర పైభాగాలకు ఆక్సిజన్ సరఫరా మెరుగ్గా జరుగుతుందని ఆమె తెలిపారు. గూని తగ్గించడంలో ఉపకరిస్తుందంటున్నారు. దీనితో పాటు నల్లద్రాక్ష, అనాస, మెగ్నీషియం ఎక్కువగా ఉండే పండ్లను తీసుకోవాలని శిరీష సూచించారు.

# టీతో పాటు సిగరెట్ తాగుతున్నారా?



**చాలా మంది టీ తాగుతూ సిగరెట్ కాలుస్తుంటారు. అయితే, అలా టీ, సిగరెట్ కలిపి తాగడం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. ఆ వివరాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.**

ఆఫీసులో పని చేస్తూ అలసిపోయినప్పుడు, ఫ్రెండ్స్‌తో కలిసి బయటికి వెళ్లినప్పుడు... రిఫ్రెష్ అవ్వడం కోసం చాలా మంది మధ్యలో టీ తాగడానికి ఆసక్తి చూపిస్తారు. అయితే, కొందరు మాత్రం 'టీ' తాగుతూ దానితో పాటుగా 'సిగరెట్' కాలుస్తుంటారు. అలా టీ తాగుతూ సిగరెట్ తాగడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ రెండింటినీ కలిపి తీసుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఆరోగ్య సమస్యలకు కారణమయ్యే ప్రమాదం ఉందంటున్నారు. టీ, సిగరెట్లను కలిపి తాగడం వల్ల గుండె జబ్బు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందంటున్నారు పరిశోధకులు. ఆ వివరాలేంటో ఈ స్టోరీలో తెలుసుకుందాం.

టీతో పాటుగా సిగరెట్ తాగడం వల్ల ఆరోగ్యానికి హానికరమని తాజాగా నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఆ అధ్యయనం ప్రకారం... ధూమపానం, మద్యపానం చేసేవారిలో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని ఎక్కువగా ఉంటుందన్న విషయం తెలిసిందే. అయితే, టీతో కలిపి సిగరెట్ తాగడం వల్ల అన్నవాహిక క్యాన్సర్ వచ్చే ప్రమాదం 30 శాతం పెరుగుతుందని అన్నల్స్ ఆఫ్ ఇంటర్నల్ మెడిసిన్ నివేదిక వెల్లడించింది. ఈ నివేదిక ప్రకారం, వేడి టీ జీర్ణ కణాలను దెబ్బతీస్తుందని, టీ-సిగరెట్‌ను కలిపి తాగడం వల్ల శరీరంలో కణాలు దెబ్బతినే ప్రమాదం రెండు రెట్లు పెరుగుతుందని పరిశోధనలో తెలింది.

టీలో కెఫీన్ ఉంటుందని, దీని వల్ల కడుపులో జీర్ణక్రియకు సహాయపడే ప్రత్యేక యాసిడ్ ఉత్పత్తి అవుతుందని, అయితే ఎక్కువ కెఫిన్ కడుపులోకి చేరితే హానికరం అంటున్నారు నిపుణులు. సిగరెట్ లేదా బీడీలలో నికోటిన్ ఉంటుందని.. టీ, సిగరెట్ రెండూ రక్తపోటును పెంచుతాయని నిపుణలు చెబుతున్నారు. గుండె కొట్టుకునే వేగాన్ని పెంచుతాయని, రక్తనాళాలపై ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. దీని వల్ల గుండెపోటు, స్ట్రోక్ మరియు ఇతర హృదయ సంబంధిత సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుందంటున్నారు. టీ, సిగరెట్ కలిసి తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థపై ప్రతికూల ప్రభావం చూపుతుందని చెబుతున్నారు. ఇది అజీర్తి, మలబద్ధకం, అల్సర్స్ లాంటి ఇతర జీర్ణవ్యవస్థ సమస్యలకు దారితీస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

అలవాటు మానడం ఎలా : చాలా మంది ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఇలా వీటికి అలవాటు పడతారని నిపుణలు చెబుతున్నారు. ఈ అలవాటు దీర్ఘకాలికంగా మీ ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ అలవాట్లను మార్చుకోవడం కోసం ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం చాలా ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. ఒత్తిడిని తగ్గించుకోవడం కోసం ప్రతి రోజూ వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలని, మంచి నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచిస్తున్నారు. మీరు సిగరెట్ అలవాటును మానేయడానికి ఇబ్బంది పడుతున్నట్లయితే, డాక్టర్‌ను సంప్రదించాలని నిపుణలు సూచిస్తున్నారు.

**టీ, సిగరెట్ తాగడం వల్ల కలిగే నష్టాలు?**

గుండెపోటు ప్రమాదం
అన్నవాహిక క్యాన్సర్
గొంతు క్యాన్సర్
నపుంసకత్వము, వంధ్యత్వం యొక్క ప్రమాదం
కడుపు పూత
చేతులు, కాళ్ల పూత
జ్ఞాపకశక్తి కోల్పోయే ప్రమాదం
బ్రెయిన్ స్ట్రోక్, హార్ట్ స్ట్రోక్ ప్రమాదం
తక్కువ ఆయుర్దాయం
ఊపిరితిత్తుల క్యాన్సర్

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com